

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 42 | బుధవారం 11 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## మీ పోలీస్... మీ ఫ్రెండ్..!



పోలీసస్టేషన్‌కు వెళ్లకుండానే ఫిర్యాదుకు అవకాశం

విశాఖ నగర పోలీస్ కమిషనర్ కొత్త ప్రయోగం

రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు

ఫిర్యాదు చేసినవారికి అక్కడికక్కడే రశీదు జారీ

2లో

## విద్యార్థులకు శుభవార్త చెప్పిన మంత్రి నారా లోకేశ్




ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం రూ. 1,200 కోట్లు విడుదల

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు అందనున్న తక్షణ ప్రయోజనం

బకాయిలన్నీ చెల్లించి, ఇకపై సకాలంలో సాయం అందిస్తామని ప్రభుత్వం హామీ

చదువులకు ఎలాంటి ఆటంకాలు ఉండవని మంత్రి నారా లోకేశ్ భరోసా





# అమరావతికి చట్టబద్ధత!

పార్లమెంటులో గందరగోళంతో అనేక బిల్లులు ఆగిపోయాయి

మలివిడత సమావేశాల్లో రాజధాని బిల్లు పెడతామన్న కేంద్ర హోం మంత్రి

ఢిల్లీలో కేంద్ర మంత్రులతో సీఎం భేటీ


తొలుత జలశక్తి మంత్రితో సమావేశం

పోలవరం రెండో దశ నిధులకు అభ్యర్థన

నల్లమలసాగర్‌కు అనుమతులివ్వాలని వినతి

ఢిల్లీలో చంద్రబాబు సుడిగాలి పర్యటన

నవ్యాంధ్ర రాజధానిగా అమరావతికి సాధ్యమైనంత త్వరలో చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబుకు హామీ ఇచ్చారు. పార్లమెంటులో గందరగోళ పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో అనేక బిల్లులు ఆగిపోయాయని.. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే



# వైసీపీ హయాంలో వేల కోట్ల అవినీతి

పేదల ఇళ్ల నిర్మాణంలో అంతులేని దోపిడీ

విజిలెన్స్ ప్రాథమిక నివేదికలో బట్టబయలు

అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కు

ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టర్లకు ముందుగానే నిధులు

ఆప్షన్-3 ఇంటికి 90 వేల వరకు అడ్వాన్స్

డబ్బు తీసుకుని పనులు చేయని కాంట్రాక్టర్లు

కమీషన్లు తీసుకుని మిన్నకున్న అధికారులు

అధికారులకు కార్పొరేషన్ షోకాజ్ నోటీసులు

కాంట్రాక్టర్ల నుంచి రికవరీ చేయకపోతే జీతాల నుంచి వసూలు చేస్తామని హెచ్చరిక

పనులు చేయని కాంట్రాక్టర్లపై కేసులకు ఆదేశం



# నెయ్యి ట్యాంకర్ల నుంచి లంచాలు..

## తిరుచానూరు మార్కెట్ కమిటీ ఉద్యోగిపై వేటు

వైష్ణవి డెయిరీ లావాదేవీలపై లోతైన విచారణ

తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కాంట్రాక్టు ఉద్యోగి తంబూరు రాధాకృష్ణపై వేటు పడింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీకి వెళ్లే నెయ్యి ట్యాంకర్ల నుంచి లంచాలు తీసుకున్న వ్యవహారంలో ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ మేరకు తిరుచానూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి హరికిషోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాధాకృష్ణ వైసీపీ హయాంలో ఆరు నెలల వ్యవధిలోనే టీటీడీకి భోలేబాబా డెయిరీ

## అసెంబ్లీలో ఇక డిజిటల్ హాజరు విధానం



సంతకాల రిజిస్టర్‌కు చెల్లుచీటీ

స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం

గవర్నర్‌ను కలసి సమావేశాలకు ఆహ్వానం




## నా పేరును మార్చడానికి మీరెవరు?

మా తల్లి పెట్టిన పేరును మార్చి పిలువడమేమిటని ఆగ్రహం

అవసరమైతే రేవంత్ ఖాన్‌గా మార్చుకోవాలని ఎద్దేవా

అన్ని స్థానాల్లో మజ్లిస్ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదని నిలదీత

మా తల్లి పెట్టిన పేరును మార్చి పిలవడానికి మీరెవరంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాను ఎవరికో దత్తపుత్రుడినని, కల్వకుంట్ల కిషన్ రావు అని పేరు మార్చుకోవాలని ముఖ్యమంత్రి విమర్శలు చేయడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పేరు మార్చి పిలవడం సరికాదని అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య ఏమైనా ఉంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలోకి లాగవద్దని సూచించారు. అంతగా అవసరమైతే మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోవచ్చని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు.




# నిధుల సాధనే లక్ష్యం

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

14న వార్షిక బడ్జెట్ ప్రతిపాదన

ఉమ్మడి జిల్లాలో సాగునీటి వనరులకు రూ.2వేల కోట్లు అవసరం

యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ, ఫిషింగ్ హార్బర్, పోర్టు, ఎయిర్‌పోర్టులు ప్రధానాంశాలు

పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహం అవసరం

పరిశ్రమల కోసం దొనకొండ ఎదురుచూపు

తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక రంగాల పనులు, పెండింగ్ బిల్లులు రాబట్టాలి

డెయిరీ పునరుద్ధరణ, సహకార సంస్థల్లో అవినీతి అంశాలపైనా దృష్టి సారించాలి

కీలకమైన శాసనసభ బడ్జెట్ సమావే శాలు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. ఈనెల 14న అసెంబ్లీలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు. ఈసారి ఇరిగేషన్ బడ్జెట్‌ను సంబంధిత మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేకంగా ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. అయితే ఈ విడత సమావేశాల సందర్భంగా ఉమ్మడి జిల్లా పరిధిలో కొత్త ప్రాజెక్టుల కన్నా

# అమరావతికి చట్టబద్ధత!



బిల్లును ప్రవేశపెడతామని ఆయన చెప్పినట్లు సమాచారం. మంగళవారం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6.30 వరకు సీఎం ఢిల్లీలో సుడిగాలి పర్యటన చేశారు. వరుసగా ఏడుగురు కేంద్ర మంత్రులను, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెర్రీని కలిశారు. అమిత్‌షాతో ఆయన నివాసంలో గంటపాటు చర్చించారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను వివరించినట్లు తెలిసింది. జగన్ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన వైనాన్ని తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో శాంతి భద్రతలను భగ్నానికి వైసీపీ ప్రయత్నిస్తోందని చెప్పారు. ఏపీలో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న నిర్ణయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చే పలు నిర్ణయాలు తీసుకున్నప్పటికీ.. రెవెన్యూ లోటు భర్తీకి తలపెట్టిన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం అవసరమన్నారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పార్లమెంటు భవనంలో భేటీ అయ్యారు. కేంద్ర బడ్జెట్ ను పార్లమెంటు ఆమోదించేలోపు రాష్ట్రానికి మరిన్ని నిధులిచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బడ్జెట్‌కు ముందు తానిచ్చిన ప్రతిపాదనల్లో పలు అంశాలపై కేంద్రం స్పందించాల్సిందన్నారు.

**కొబ్బరి సాగు అభివృద్ధికి 200 కోట్లివ్వండి..** రాష్ట్రంలో మఖానా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను సీఎం కోరారు. కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని.. అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. సేంద్రియ సాగుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. 'పీఎం ప్రణామ్ పథకం కింద ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులివ్వండి. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల ఇచ్చే పీఎం ప్రణామ్ ప్రోత్సాహకాలివ్వాలి. 2024-25కు సంబంధించిన రూ.216 కోట్లు ఇవ్వాలి. సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించాం. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ సాగును ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లల్లో సేంద్రియ సాగుకు సమ్మతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్లు సాయం చేయండి. కొబ్బరి ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు ఆధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలి. కొబ్బరి రైతులకు లాభం చేకూర్చేలా.. సుమారు 15 వేల మందికి ఉపాధి కలిగించేందుకు ప్రాసెసింగ్ పార్క్, మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్లు పని చేస్తాయి. 'పర్ డ్రాప్.. మోర్ క్రాప్' పథకం కింద పెండింగ్‌లో ఉన్న రూ.695 కోట్లను విడుదల చేయండి. ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ సిస్టం కింద 2025-26 సీజన్‌లో తోతాపురి మామిడికి కేంద్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.100 కోట్లు కూడా విడుదల చేయాలి. ధరలు పడిపోవడంతో ఇబ్బందులు పడ్డ తోతాపురి రైతులకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల వాటాను కలిపి రూ.200 కోట్లు చెల్లించాం' అని చెప్పారు.

**రైల్వే మంత్రికి వినతులు..** వైజాగ్-విజయవాడ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్‌ను మంజూరు చేయాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం విన్నవించారు. 'విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలి. హైదరాబాద్-శ్రీశైలం-మార్కాపురం కొత్త రైల్వేలైన్ ద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీ పెంచాలి. తిరుపతి మీదుగా విజయవాడ-బెంగళూరు మధ్య వందేభారత్ సర్వీసు నడపాలి. వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వండి. అక్కడ రైలు బోగీల నిర్వహణ టెర్మినల్‌ను ఏర్పాటు చేయండి. బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలి. వైజాగ్ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ విడుదల చేయాలి. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్ పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలి. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిల్లో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలి. ఉత్తర-దక్షిణ భారతాలను కలుపుతూ ఇటార్సీ-విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకరించాలి. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలి. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను అనుసంధానించేలా పలు కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనలను ఆమోదించాలి' అని కోరారు. ఇటీవల బడ్జెట్‌లో ఏపీ గుండా వెళ్లేలా మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

**లాభాలబాటలో స్టీల్‌ప్లాంట్..** కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో పార్లమెంటులో భేటీ అయిన సీఎం.. వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టడానికి సహకరించినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఆర్థిక సాయం, రాష్ట్ర ప్రభుత్వ మద్దతు, కార్మికులు- ఉద్యోగుల పట్టుదల, శ్రమతో లాభాలు సాధ్యమయ్యాయని వివరించారు. పైగా స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేస్తోందని చెప్పారు. భవిష్యత్‌లోనూ ఇదే విధమైన తోడ్పాటు, సహకారాన్ని అందించాలని కోరారు. ఆయా భేటీల్లో చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కూటమి ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాదరావు, కలిశెట్టి అప్పలనాయుడు, బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు, మాగుంట శ్రీనివాసులురెడ్డి, కేశినేని చిన్ని, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీకే పార్థసారథి, తెన్నేటి కృష్ణప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ, జీఎం హరీశ్, శ్రీభరత్, వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ ఉన్నారు.

**స్వచ్ఛభారత్ నిధులివ్వండి..** స్వచ్ఛ భారత్‌లో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. వేస్ట్ మేనేజ్మెంట్, జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు తీసుకున్న చర్యలను తెలియజేశారు. 'స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0' కింద రూ.276 కోట్ల ఖర్చుతో జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్‌కు కార్యాచరణ రూపొందించాం. స్వచ్ఛ భారత్ మిషన్-2.0లో భాగంగా కేంద్ర వాటా కింద రూ. 105 కోట్లు మంజూరు చేయాలి' అని కోరారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన విశాఖ మెట్రోకు సానుకూలంగా స్పందించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కాగా విశాఖ మెట్రో నిర్మాణానికి చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని.. వాటిని త్వరగా పరిష్కరించాలని కోరినట్లు సీఎం మీడియాకు చెప్పారు.

**ఢిల్లీకి మంత్రి లోకేశ్** మంత్రి లోకేశ్ మంగళవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యేందుకు హుటాహుటిన వెళ్లారు. ఢిల్లీలో ఆయన పలువురు కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంది. బుధవారం తిరిగి అమరావతి చేరుకుంటారు.

## విద్యార్థులకు శుభవార్త చెప్పిన మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మంది విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం రూ. 1,200 కోట్లను విడుదల చేసినట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ప్రకటించారు. తాజాగా బ్యాంకు విడుదల ఉత్తర్వుల (దీ=హం) ద్వారా ఈ నిధులను తక్షణమే విడుదల చేస్తున్నామని, దీనివల్ల విద్యార్థులకు వెంటనే లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మా హామీ ఒక్కటే. ఇకపై చదువులకు ఎవరికీ ఎలాంటి ఆటంకాలు ఎదురుకావు. పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ పూర్తిగా చెల్లించి, భవిష్యత్తులో సకాలంలో సాయం అందించడమే మా ప్రభుత్వ స్పష్టమైన నిబద్ధత," అని వివరించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. "మీ ప్రభుత్వం మీకు తోడుగా ఉంది, మీరంతా ధైర్యంగా చదువుకోండి" అని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ నిధుల విడుదలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## అసెంబ్లీలో ఇక డిజిటల్ హాజరు విధానం

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వైకాపా ఎమ్మెల్యేల వరుస గైర్హాజరు నేపథ్యంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకనుంచి డిజిటల్ విధానంలోనే ఎమ్మెల్యేల హాజరు తీసుకోవాలని నిర్ణయించారు. ఇకపోతే అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అధికారులు, పోలీస్ అధికారులతో స్పీకర్ అయ్యన్నయన్నా, డిప్యూటి స్పీకర్ రఘురామరాజులు సమావేశమయ్యారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుంటే సభకు హాజరు కాని సభ్యులు జీతాలు తీసుకోవడం, ఎమ్మెల్యేలుగా కొనసాగడం సబబా? అని వివిధ సందర్భాల్లో స్పీకర్ అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకున్న విచక్షణాధికారాలతో ఎమ్మెల్యేల హాజరుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి ఇప్పటి వరకు వైకాపాకు చెందిన 11 మంది ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగానికి హాజరుకావడం తప్ప.. శాసనసభ సమావేశాల్లో పాల్గొనడం లేదు. వరుసగా 60 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరైతే.. ఆ సభ్యుడిపై అనర్హత వేటు వేయవచ్చని చట్టంలో ఉందని శాసనసభ వ్యవహారాలశాఖ అధికారులు చెబుతున్నారు. గవర్నర్ ప్రసంగం సమయంలో సభకు వచ్చినంత మాత్రాన సమావేశాలకు హాజరైనట్టు పరిగణనలోకి తీసుకోరని తెలుస్తోంది. దీనిపై చర్చ జరుగుతున్న సమయంలో.. గత పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, దొంగ చాటుగా సంతకాలు చేసి వెళ్లిపోకుండా డిజిటల్ హాజరు ప్రవేశ పెట్టాలని స్పీకర్ నిర్ణయించారు. నేటి గవర్నర్ ప్రసంగం అసెంబ్లీ సమావేశాల్లో కౌంట్ కాదనేది ప్రభుత్వ వర్గాల వాదన. గవర్నర్ ప్రసంగం తర్వాత జరిగే బీఏసీ సమావేశంలో సభ ఎన్నిరోజులు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు ఇప్పటి వరకు బీఏసీ సమావేశానికి హాజరైన సందర్భాలు లేవు. ఈ క్రమంలో ఇకపై అసెంబ్లీకి హాజరైన ఎమ్మెల్యేలు హాజరు డిజిటల్ పద్ధతిలో నమోదు చేయాలని అసెంబ్లీ అధికారులకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆదేశాలు ఇచ్చారు.. దీంతో, ఇకపై రిజిస్టర్ లో హాజరు పద్ధతి ఉండదని.. ఎమ్మెల్యేలకు బులిటెన్ విడుదల చేశారు అసెంబ్లీ సెక్రెటరీ జనరల్ ప్రసన్న కుమార్. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభకు రాకుండానే హాజరు పట్టికలో సంతకం చేస్తున్నారని ఇప్పటికే విమర్శలు వస్తున్నాయి.. వైసీపీ ఎమ్మెల్యేలు కొందరు అసెంబ్లీ లోపలికి రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిపోతున్నారనే చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో డిజిటల్ అటెండెన్స్ పై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది.. బుధవారం వైఎస్ జగన్ కూడా అసెంబ్లీకి హాజరవుతారని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఇప్పటికే క్లారిటీ ఇచ్చిన విషయం విదితమే.. ఇదిలావుంటే అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి అసెంబ్లీ సమావేశాలకు ఆహ్వానించారు. సమావేశాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆయనకు వివరించారు. బుధవారం ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు.

## నెయ్యి ట్యాంకర్ల నుంచి లంచాలు..

సరఫరా చేసిన నెయ్యి ట్యాంకర్ల నుంచి రూ.3.68 లక్షలు లంచంగా వసూలు చేశాడు. తిరుపతిలోని అలిపిరి చెక్ పాయింట్ వద్ద మాటు వేసి ఈ దందా నడిపాడు. అసలుకు అలిపిరి చెక్ పాయింట్ వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీకి చెక్‌పోస్టు లేదు. అయినా రూ.లక్షలు వసూలు చేసిన రాధాకృష్ణ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన వాచ్‌మెన్‌గా నియమితుడైన ఓ చిరుద్యోగి. భోలేబాబా డెయిరీ కమీషన్ ఏజెంట్ పీపీ శ్రీనివాసన్ డెయిరీలో రాధాకృష్ణకు ఇచ్చిన లంచాల వివరాలు సిట్ కంటబడ్డాయి. సిట్ నివేదిక నేపథ్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఇప్పటికే తిరుచానూరు మార్కెట్ కమిటీ కార్యదర్శి జానకిరామ్‌ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

**వైష్ణవి డెయిరీపై విచారణకు ఆదేశం** మరోవైపు తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పునబాక వద్ద ఉన్న వైష్ణవి డెయిరీ ఉత్పత్తుల రవాణాకు సంబంధించిన లావాదేవీలపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ లోతైన విచారణకు ఆదేశించింది. సిట్ నివేదికతో ఇప్పటికే ప్రాథమిక విచారణ చేపట్టిన అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. 2023 నవంబరు 21 నుంచి 2024 జూలై 3 వరకు వైష్ణవి డెయిరీ నుంచి వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సెస్ తదితర పన్నుల కింద రూ.57.38 లక్షలు చెల్లింపులు జరిగినట్టు పేర్కొన్నారు.

**ఆ ఐదేళ్లలో నెయ్యి కొనుగోళ్ల వివరాల కోసం లేఖ** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన డెయిరీలు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సక్రమంగా సెస్ చెల్లించాయా? లేదా అన్నదానిపై తాజాగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ దృష్టి సారించింది. ఆ క్రమంలో 2019-2024 మధ్య చేపట్టిన నెయ్యి కొనుగోళ్ల వివరాలు కోరుతూ టీటీడీకి లేఖ రాసింది.


## 50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మాదాపూర్ ఎస్ఐ వినయ్



హైదరాబాద్ / మాదాపూర్ టౌన్ న్యూస్, ఫిబ్రవరి 10( నంది పత్రిక ) మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన క్రైం నెంబర్ 2202/2025 కేసులో జారీ చేసిన నోటీసుల కాపీలు అందించడంలో, అలాగే భవిష్యత్తులో ఈ కేసులో ఫిర్యాదుదారుడిని అరెస్టు చేయకుండా సహాయం చేస్తానని చెప్పి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గండ్ర వినయ్ లంచానికి పాల్పడ్డాడు. అధికారిక విధుల్లో సహకారం అందించేందుకు ఫిర్యాదుదారుడి నుంచి రూ.50,000 లంచం డిమాండ్ చేసిన ఎస్ఐ, అదే మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గాపట్టుబడ్డాడు. ఫిర్యాదుదారుడి సమాచారం మేరకు ముందుగానే వల పన్నిన ఏసీబీ అధికారులు, లంచం లావాదేవీ జరుగుతున్న క్షణంలోనే ఎస్ఐ వినయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన వద్ద నుంచి లంచం మొత్తం స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ ప్రారంభించారు. ఈ ఘటనతో పోలీస్ శాఖలో కలకలం రేగింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను విస్మరించి, లంచాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ వినయ్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల గ్రౌండ్ లో నిర్వహణ

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10 ( నందిపత్రిక )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ ఎడిషన్ సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలుములుగు జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీ రామ్మోహన్ ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు 9వ తేదీ 10వ తేదీ రెండు రోజులపాటు జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల గ్రౌండ్ వేదికగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు రోజులపాటు 28 అంశాల క్రీడా పోటీలలో సుమారు 1100 మంది పైచిలుకు క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.క్రీడా పోటీలలో గెలుపొందిన మరియు పాల్గొన్న క్రీడాకారులకు మెడల్స్, షీల్డ్స్ లతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎస్ జి ఎఫ్ ఐ సెక్రటరీ బి వేణు, ఐ టి డి ఏ స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ, కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బు పిడి మల్లయ్య , పీటిలు కోచ్ లు పాల్గొన్నారు.



# వైసీపీ హయాంలో వేల కోట్ల అవినీతి

వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మరో భారీ అవినీతి బయటపడింది. పేదల ఇళ్ల నిర్మాణంలోనూ వేల కోట్లు కొట్టేసిన విషయం వెలుగుచూసింది. ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణంలో అడ్వాన్స్ పేరుతో కాంట్రాక్టర్లు ముందస్తుగా డబ్బు తీసుకున్నారు. కమీషన్ల కక్కుర్తితో అధికారులు వారికి సహకరించారు. ఇద్దరూ కుమ్మక్కై భారీగా దోచేసి చివరికి ఇళ్లు నిర్మించకుండానే వదిలేశారు. ఈ వ్యవహారాన్నంతటినీ క్షుణ్ణంగా పరిశీలించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక రాష్ట్ర గృహనిర్మాణ శాఖలో ప్రకంపనలు పుట్టిస్తోంది. అడ్డగోలుగా సాగిన ఈ దోపిడీ వ్యవహారంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు ఫిర్యాదులు చేయడంతో కూటమి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ కాంట్రాక్టర్లు, హౌసింగ్ అధికారులు కలిసి సాగించిన అవినీతి తీరుపై విజిలెన్స్ ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పించింది. అక్రమాలకు పాల్పడిన అధికారుల జాబితాను రూపొందించి, వారిపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. హౌసింగ్ అధికారుల సహకారంతో భారీ మొత్తాల్లో ముందుగానే బిల్లులు తీసేసుకుని పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వని కాంట్రాక్టర్ల నుంచి అదనపు మొత్తాలను రికవరీ చేయాలని కూడా విజిలెన్స్ సిఫారసు చేసింది. అక్రమాలకు పాల్పడిన హౌసింగ్ ఏఈలు, డీఈలు, డీఈఈలు, ఈఈలు, డీహెచ్‌హెచ్‌లతో పాటు పదవీ విరమణ చేసిన అధికారులపై క్రమశిక్షణ చర్యలకు రంగం సిద్ధం చేస్తూ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ అరుణ్‌బాబు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పలు జిల్లాల్లో 300 నుంచి 400 మందికి పైగా హౌసింగ్ ఇంజినీర్లు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీలకు ఈ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఇళ్లు నిర్మించని కాంట్రాక్టర్లతో వెంటనే వాటిని పూర్తి చేయించాలని లేదా వారికి అదనంగా చెల్లించిన ప్రభుత్వ ధనాన్ని కాంట్రాక్టర్ల నుంచి రికవరీ చేయాలని ఆ షోకాజ్ నోటీసుల్లో పేర్కొన్నారు. లేకపోతే సంబంధిత ఇంజినీర్ల జీతాల నుంచి లేదా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ నుంచి రికవరీ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. షోకాజ్ నోటీసులకు ఏడు రోజుల్లోగా తగిన వివరణ ఇవ్వకపోతే.. వెంటనే చార్జిమెమోలు జారీ చేసి ఉద్యోగాల నుంచి తొలగించడానికి కూడా వెనకాడబోమంటూ రాష్ట్ర గృహ నిర్మాణశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ ఇటీవల జూమ్ మీటింగ్ పెట్టి క్షేత్రస్థాయి అధికారులకు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అడ్వాన్స్ తీసుకుని ఇళ్లు కట్టకుండా పోయిన కాంట్రాక్టర్లపై కూడా ఎక్కడికక్కడ పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టాలంటూ మౌఖిక ఆదేశాలు జారీచేశారు.

**కాంట్రాక్టర్లంతా వైసీపీ వాళ్లే** ఇళ్లు కట్టుకోలేని పేదలకు ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇస్తుందని నాడు జగన్ ఇచ్చిన హామీతో రాష్ట్రవ్యాప్తంగా 3.51 లక్షల మంది నిరుపేద లబ్ధిదారులు ఆప్షన్-3ని ఎంపిక చేసుకున్నారు. ఈ ఇళ్ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్ల ముసుగులో ఉన్న వైసీపీ నేతలకు అప్పగించారు. ప్రభుత్వ పెద్దలు చెప్పారని హౌసింగ్ అధికారులు నిబంధనలను పక్కనబెట్టి టెండర్లు, అగ్రిమెంట్లు, పూచీకత్తులు (ఈఎండీ) ఏమీ లేకుండానే రూ.వేల కోట్ల విలువైన పనులను వైసీపీ కాంట్రాక్టర్లకు కట్టబెట్టేశారు. కాంట్రాక్టర్లకు ముందుగానే ఒక్కో ఇంటికి బేస్‌మెంట్ నిర్మాణానికే రూ.70 వేలు చొప్పున అడ్వాన్సులు చెల్లించారు. ఆపై అత్యంత నాసిరకంగా బేస్‌మెంట్లు నిర్మించి, వాటిలో మట్టి కూడా నింపకుండా వదిలేశారు. ఈ అక్రమాలన్నీ కళ్ల ముందు కనబడుతున్నా హౌసింగ్ అధికారులు తర్వాతి దశల (బీమ్, లింటెల్) కోసం మళ్లీ ఒక్కో ఇంటికి రూ.20వేలు చొప్పున మరోసారి కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించారు. పేదలకు నిర్మించే ఒక్కో ఇంటి యూనిట్ విలువ రూ.1.80 లక్షలు కాగా.. వాటి పనులు జరగకుండానే హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు అడ్వాన్సుల కింద ఒక్కో ఇంటికి రూ.90 వేలు చొప్పున కాంట్రాక్టర్లకు చెల్లించేశారు. సగం డబ్బులు అడ్వాన్సుల కింద తీసేసుకున్న కాంట్రాక్టర్లు తర్వాత తూతూ మంత్రంగా గోడలు కట్టేసి వెళ్లిపోయారు. దాంతో ఆప్షన్-3 ఇళ్లు దాదాపుగా పునాదులకే పరిమితమయ్యాయి.

**ఒక్క రాక్రీట్ సంస్థకు దోచిపెట్టిందే 80 కోట్లు**

అనంతపురం జిల్లాకు చెందిన వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి బంధువులకు చెందిన రాక్రీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఏడు జిల్లాల్లో ఏకంగా 51,633 ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును కట్టబెట్టారు. ఈ సంస్థ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయకపోయినా హౌసింగ్ అధికారులు ఏకంగా రూ.80.53 కోట్లకుపైగా ప్రభుత్వ ధనాన్ని అదనంగా చెల్లించారు. ఈ డబ్బును రికవరీ చేయాలని ప్రభుత్వానికి విజిలెన్స్ సిఫారసు చేసింది. అలాగే నెల్లూరు జిల్లాలో ఇళ్లు నిర్మించకుండానే 178 మంది కాంట్రాక్టర్లకు రూ.63 కోట్లు అదనంగా చెల్లించారు. ఇది కాకుండా గతంలో కట్టుకున్న పాత ఇళ్లకు కూడా హౌసింగ్ అధికారులు రూ.36 కోట్లకు పైగా బిల్లులు మంజూరు చేసినట్లు విజిలెన్స్ గుర్తించింది. నెల్లూరు జిల్లాకు చెందిన జేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు 10 జిల్లాల్లో 75 వేలకు పైగా ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును అప్పగించారు. అజాయా వెంచర్స్‌కు పలు జిల్లాల్లో 23వేలకు పైగా ఇళ్ల కాంట్రాక్టును కట్టబెట్టారు. పలు జిల్లాల్లో వైసీపీ వ్యక్తులకు కాంట్రాక్టులు ఇచ్చారు. గత ప్రభుత్వ పెద్దల సిఫార్సులతో కాంట్రాక్టులు పొందిన వీరంతా రూ.వందల కోట్లలో అడ్వాన్సులు, మెటీరియల్స్ తీసేసుకుని ఇళ్లు నిర్మించకుండా చేతులెత్తేశారు. అలాంటి కాంట్రాక్టర్లందరిపై కేసులు పెట్టాలని జిల్లా అధికారులకు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఏలూరు జిల్లా హౌసింగ్ అధికారులు అజాయా వెంచర్స్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిగిలిన కాంట్రాక్టర్లపైనా కేసులు పెట్టేందుకు ఆయా జిల్లాల హౌసింగ్ అధికారులు సిద్ధమవుతున్నారు. ఇక హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో దాదాపు 30వేల టన్నుల స్టీలు, భారీ మొత్తంలో సిమెంట్ ఒకేసారి కొనుగోలు చేసేశారు. కమీషన్ల కోసం దాదాపు రూ.25 వేల కోట్లకుపైగా విలువైన మెటీరియల్‌ను గొడౌన్లలో డంప్ చేశారు. ఇప్పుడదంతా తుప్పుబట్టి ఎందుకూ కాకుండా పోతోంది. ఈ మెటీరియల్ దాచడానికి తీసుకున్న గొడౌన్లకు హౌసింగ్ కార్పొరేషన్ నుంచి ప్రతి నెలా రూ.10 కోట్ల చొప్పున అద్దె చెల్లిస్తూ వస్తున్నారు.

**కట్టినవి 5 లక్షల ఇళ్లే** జగన్ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్, గ్రామీణ్) పథకం కింద రాష్ట్రానికి 23 లక్షల ఇళ్లు మంజూరయ్యాయి. వైసీపీ దిగిపోయే నాటికి కేవలం 5 లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేసింది. మౌలికసదుపాయాలు కల్పించకపోవడంతో ఆ ఇళ్లన్నీ నిరుపయోగంగా పడిఉన్నాయి. మిగిలిన 18 లక్షల ఇళ్ల నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయినప్పటికీ ఆ ఇళ్లను పూర్తి చేస్తున్నట్లుగా హౌసింగ్ అధికారులు ఆన్‌లైన్‌లో స్టేజ్ అప్‌డేషన్ చేసేస్తూ.. వాటికి నిధులను డ్రా చేసేసుకున్నారు. పేదల ఇళ్లకు కేంద్రం ఇచ్చే సబ్సిడీ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ చేస్తుండటంతో.. ఆ నిధులను ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్ల ఖాతాల్లోకి బదిలీ చేసుకునేలా బ్యాంకుతో మాట్లాడి ఏర్పాట్లు చేశారు. ఈ విధంగా రూ. వేల కోట్లను అక్రమ పద్ధతుల్లో కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు. తర్వాత కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల రూపంలో రూ. కోట్లలో కూడబెట్టుకున్నారు. **తప్పులన్నీ కిందిస్థాయి అధికారులవేనా?** వైసీపీ నాయకులతో కుమ్మక్కై అడ్డగోలు కార్యకలాపాల ద్వారా మొత్తం గృహ నిర్మాణ పథకాన్ని పక్కదారి పట్టించడానికి పూర్తిగా అప్పటి హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ బాధ్యుడని, ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విభాగం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ అక్రమాలు జరిగినప్పుడు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా ఐఏఎస్ అధికారి భరత్ గుప్తా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలన్నీ అప్పుడు, ఇప్పుడూ కూడా గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అజయ్‌జైన్ నోటీసులో ఉన్నాయని విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత విజిలెన్స్ రిపోర్టు ఆధారంగా అక్రమార్కులపై చర్యలకు ఆదేశించడంతో.. మొత్తం తప్పులన్నింటినీ క్షేత్రస్థాయిలోని హౌసింగ్ అధికారులపైకి నెట్టేసి ఉన్నతాధికారులు తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని జిల్లాల్లో షోకాజ్ నోటీసులు అందుకున్న ఇంజినీర్లు ఆరోపిస్తున్నారు. ఉన్నతస్థాయి నుంచి ఎప్పటికప్పుడు జారీ చేసిన ఆదేశాలనే తాము అనుసరించామని, కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేసే అధికారం తమకు లేదని వారు స్పష్టం చేస్తున్నారు. తమకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకునేలా ఆదేశాలు ఇవ్వాలని వారంతా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి





## ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, నంది పత్రిక.....బస్టాండ్ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎమ్మిగనూరు బస్టాండ్ లోని టాయిలెట్స్, షాపులు, హోటల్ లు తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. బస్టాండ్ పరిసరాల్లో శానిటేషన్ సరిగా నిర్వహించకపోవడం, పబ్లిక్ టాయిలెట్ లో డోర్ లు లేకపోవడం, పరిశుభ్రత లేకపోవడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి, ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. బస్టాండ్ పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రతిరోజూ శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టాయిలెట్ లను శుభ్రంగా ఉంచాలన్నారు. బస్టాండ్‌లోని హోటల్ ను తనిఖీ చేస్తున్న సమయంలో వంట చేయడానికి ఎవ నూనె ఉపయోగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కమర్షియల్ అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ వినియోగిస్తున్నట్లు గుర్తించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటల్ యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్ఓ ను ఆదేశించారు. షాపులను తనిఖీ చేస్తూ ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు వస్తువులను విక్రయించకూడదని కలెక్టర్ షాప్ యజమానులను హెచ్చరించారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డిఎంహెచ్వో భాస్కర్, పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, కర్నూలు బస్ స్టాండ్ డిపో మేనేజర్, ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే కోట్ల అండ

### మానవత్వం చాటుకున్న డోన్ శాసనసభ్యుడు



నందిపత్రిక –ప్యాపిలి అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న క్రమంలో డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురై రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో ఉన్న ఒక పూజారిని కాపాడి, ఆపన్న హస్తం అందించారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి విజయవాడకు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలో తమ్మ రాజు పల్లె సమీపంలో ఒక రోడ్డు ప్రమాదం జరిగినట్లు ఆయన గమనించారు. సిమెంట్ నగర్‌కు చెందిన ఓ పూజారి ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉండటం చూసిన ఎమ్మెల్యే, వెంటనే తన వాహనాన్ని నిలిపివేశారు. సమయం వృథా చేయకుండా బాధితుడి పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు. బాధితుడిని స్వయంగా అంబులెన్స్‌లోకి ఎక్కించి, సమీపంలోని ఆసుపత్రికి తరలించేలా దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే బాధితుడికి తక్షణమే అత్యుత్తమ వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. చికిత్సలో ఎటువంటి జాప్యం జరగకుండా అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. బాధితుడు పూర్తిగా కోలుకునే వరకు ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని వైద్యులను కోరారు. అత్యవసరమైన అసెంబ్లీ పనుల నిమిత్తం వెళు తున్నప్పటికీ, ఒక ప్రాణాన్ని కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా భావించిన ఎమ్మెల్యే తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. "ప్రజాప్రతినిధి అంటే కేవలం పదవి మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కూడా" అని ఆయన నిరూపించారని స్థానిక ప్రజలు మరియు అభిమానులు కొనియాడారు.

## ఉన్నత విలువలతో విజయం వైపు ప్రయాణం.



బేతంచెర్ల ఫిబ్రవరి 10 ( నంది పత్రిక ). బేతంచెర్ల పట్టణంలో గల శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాల యందు ఉన్నత పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ ఇ.ఎస్. మారుతీ కృష్ణన్ శర్మ, కార్యదర్శి సముద్రాల మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత విలువలతో విజయం వైపు పయణం అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. బేతంచెర్ల మండల ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు కె.జనార్ధన్, వాసవి క్లబ్ అధ్యక్షులు రమణ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులు మంచి సంస్కారం,విలువలు,క్రమశిక్షణ,అంకిత భావంతో చదివి,విజయ శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల వికాసానికి,సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలియ జేశారు.విద్యార్థుల పక్షాన అంకిత భావంతో శ్రమిస్తున్న ఉన్నత పాఠశాల ప్రసిడెంట్ మారుతీ కృష్ణన్ శర్మ మరియు కార్యదర్శి మద్దిలేటి స్వామి చేస్తున్న సేవా కార్య క్రమాలను రమణ ప్రశంశించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జగన్,సెక్రటరి మధు సురేంద్ర బాబు మరియు ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు ఇ.ఎస్.తిరుమలేష్ గౌడ్,శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాల అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు అందుబాటులో ఉన్నాయి, ఏవో స్వాతి



వెలుగోడు, ఫిబ్రవరి 10 (నంది పత్రిక): వెలుగోడు మండల రైతు సోదరులకు వ్యవసాయ శాఖ వినూత్న సేవలను అందుబాటులోకి తెచ్చింది. క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలను రైతులు సులభంగా బుక్ చేసుకునే విధంగా స్టోర్‌లో యువరైజేషన్ కిసాన్ యాప్ అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు.ఈ యాప్ ద్వారా రైతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డ్రోన్ సేవను సులభంగా బుకింగ్ చేసుకోవచ్చని ఆమె పేర్కొంది. డ్రోన్ల సహాయంతో పురుగు మందులను పిచికారీ చేయడం ద్వారా తక్కువ సమయంలోనే పనులు పూర్తవుతాయి, ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు.ఈ సందర్భంగా యువరైజేషన్ యాప్ వినియోగ విధానం, డ్రోన్ సేవల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సంబంధిత పోస్టర్లను విడుదల చేసి వివరించారు. రైతులందరూ ఈ ఆధునిక సాంకేతిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలి

### -యూనిఫైడ్ సర్వేను వేగవంతం చేయండీ

### - ఎంపీడీఓ మేరీ

కొత్తపల్లి – నంది పత్రిక : అంగన్వాడీ సెంటర్లలో ఉన్న ప్రతి చిన్నారికి సిబ్బంది క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలని ఎంపీడీఓ మేరీ' సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్-1 ని అకస్మిక తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల రిజిస్టర్లు, పౌష్టికాహారం సంబందించిన రిజిస్టర్లు, ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. చిన్నారులకు పాలు, గుడ్డు, పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. అదేవిధంగా గర్భవతులకు, బాలింతలకు కూడా ప్రభుత్వం అందించే అన్ని అందించాలని చెప్పారు. అదేవిధంగా గ్రామంలో సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని చెప్పారు. వ్యక్తుల వివరాలు ఆన్లైన్ నందు తప్పుగా నమోదు చేయకుండా విదులు నిర్వహించాలన్నారు. తప్పులు దొర్లితే కుటుంబాలు ప్రభుత్వం అందించే సంక్షేమ, ఇతర పథకాలకు అనర్హులు అవుతారన్నారు. కాబట్టీ పక్కాగా సర్వే చేయాలన్నారు.





## విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కష్టపడి చదువుకోవాలి.

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నంది పత్రిక.....విద్యార్థులు పాఠశాల దశలోనే జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి విద్యార్థులకు అవగాహన కల్పించారు.మంగళవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యా బోధన, ఉపాధ్యాయుల పనితీరు, హాజరు వివరాలు, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలకు తక్కువ సమయం ఉందని, ప్రత్యేక శ్రద్ధ తో చదువుకోవాలని సూచించారు..చదువుకునే సమయంలో సబ్జెక్ట్ పరంగా ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం, తాగునీటి సదుపాయం తదితర మౌలిక వసతులు ఏ విధంగా ఉన్నాయని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, రాబోయే పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తహాసిల్దార్ గీతా ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



## నడకదారిలో శ్రీశైలం వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





శ్రీశైలం ఫిబ్రవరి 10 (నంది పత్రిక) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని కైలాస ద్వారం వద్ద ఉన్న నడకదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్, పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్న భక్తులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులకు సరిపడుగా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై భక్తుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా నడకదారిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల అమలు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే టాయిలెట్ల శుభ్రత, శుద్ధమైన మంచినీటి సరఫరా, భోజన ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు తదితర సౌకర్యాల అమలు పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా కొనసాగించాలని, చిన్న లోపం కూడా తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించి దర్శనానికి చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే లక్షలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి

లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు.ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది.

## జగ్గారెడ్డిపై సదాశివపేటలో కేసు నమోదు

మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిపై కేసు నమోదయింది. మున్సిపల్ ఎన్నికల నియమావళిని ఉల్లగించారని ఆయనపై సదాశివపేట పీఎస్ లో కేసు నమోదు చేశారు. సదాశివపేటలోని ఓ హోటల్ వద్ద పేదలకు, వృద్ధులకు డబ్బులు పంచుతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సీఐ వెంకటేశ్ అక్కడకు చేరుకుని... అక్కడ ఉన్న జగ్గారెడ్డిని, మరికొందరు స్థానికులను అక్కడి నుంచి పంపించివేశారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పరిశీలన





## శ్రీశైలం దేవస్థానంలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలు

**శ్రీశైలం ఫిబ్రవరి 10 (నంది పత్రిక)** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. దేవస్థానం ప్రారంభ ద్వారం నుండి భక్తుల క్యూ లైన్లు, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, అల్పాహార పంపిణీ కేంద్రాలు, శానిటేషన్ ఏర్పాట్లు తదితర అంశాలను చివరి వరకు పరిశీలించి, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. శివ స్వాములు విశ్రాంతి తీసుకునే చంద్రావతి కళ్యాణ మండపాన్ని సందర్శించి అక్కడ కల్పించిన సదుపాయాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుడి వెలుపల ఉన్న క్యూ లైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేసి, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అల్పాహారం, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు (ఐఖీవీణలు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన భారీగా భక్తులు



తరలివస్తున్న నేపథ్యంలో అదనంగా చేపట్టిన ఏర్పాట్లను కూడా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అవసరమైన మార్గనిర్దేశం చేశారు. భక్తులు పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం కలగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు, దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం – బేతంచెర్ల మండల వాసి పూజారికి తీవ్ర గాయాలు.

**ప్రమాదంను గమనించిన డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.**

**ఆపస్మారక స్థితిలో ఉన్న పూజారిని చూసి కారు ఆపి అంబులెన్స్ ను పిలిపించిన డోన్ ఎంఎల్ఏ కోట్ల.**



**బేతంచెర్ల ఫిబ్రవరి 10 ( నంది పత్రిక ).** ఎపి.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విజయవాడకు ప్రయాణమై వెళుతున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, మార్గమధ్యంలో తమ్మ రాజు పల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించారు. ప్రమాదంలో బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ గ్రామానికి చెందిన ఒక పూజారి తీవ్రంగా గాయపడి రోడ్డుపై అపస్మారక స్థితిలో ఉన్న విషయాన్ని గుర్తించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వెంటనే తన వాహనాన్ని నిలిపి,సహాయక చర్యలు ప్రారంభించారు.మానవతా దృక్పథంతో స్పందించిన డోన్ ఎమ్మెల్యే,ఎటువంటి ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌ను పిలిపించి,గాయపడిన పూజారిని తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితుడికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించాలని, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని స్పష్టంగా డాక్టర్లను ఆదేశించారు.బాధితుడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ,పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల కోసం ప్రయాణంలో ఉన్నప్పటికీ, ఒక ప్రాణాన్ని కాపాడేందుకు సమయాన్ని వెచ్చించిన డోన్ ఎమ్మెల్యే మానవీయతకు,స్థానిక ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యత కలిగిన నాయకుడిగా ఆయన చూపిన ఈ స్పందన అందరికీ ఆదర్శంగా నిలిచిందని పలువురు కొనియాడారు.

# గ్యాస్ వినియోగదారులపై అదనపు భారం వద్దు

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక......**గ్యాస్ వినియోగదారుల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు డబ్బులు వసూలు చేయకూడదని, వినియోగదారులకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి భారత్ గ్యాస్ మాధురి ఏజెన్సీ సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ మాధురి ఏజెన్సీ పనితీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే గ్యాస్ సిలిండర్లు అందించాలని, హోమ్ డెలివరీ పేరుతో గానీ, ఇతర కారణాలతో గానీ వినియోగదారుల నుంచి అదనపు డబ్బులు అడిగినట్లు ఫిర్యాదులు ఎక్కడ రాకూడదని కలెక్టర్ భారత్ గ్యాస్ మాధురి ఏజెన్సీ వారిని హెచ్చరించారు. వినియోగదారుల సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని, ప్రజల నుంచి మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చేలా సేవలు మెరుగుపరచాలన్నారు. అదనపు వసూళ్లపై ఫిర్యాదులు అందితే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డిఎస్ఓ రాజా రఘువీర్, తహసిల్దార్ గీతా ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీ ల్లో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

## వాట్సప్ గవర్నెన్స్ లో ఈ నెల కూడా జిల్లా మొదటి స్థానంలో ఉండాలి నాలుగు రోజుల్లోపు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి కావాలి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.......**పీహెచ్సీ ల్లో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మెడికల్ ఆఫీసర్లు,ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులతో ఆస్పత్రుల్లో వైద్యసేవలు, వాట్సప్ గవర్నెన్స్,యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు..పీహెచ్సీ ల్లో డాక్టర్లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కచ్చితంగా అందుబాటులో ఉండాలన్నారు. మందులను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఆస్పత్రి లో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలన్నారు. పరిసరాలు కూడా శుభ్రంగా ఉండేలా పారిశుధ్య చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చేలా వైద్య సిబ్బంది సేవలు అందించాలని కలెక్టర్



సూచించారు.వాట్సప్ గవర్నెన్స్ లో గత నెల లో జిల్లా అగ్ర స్థానంలో ఉందని, ఈ నెల కూడా జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వాట్సప్ ద్వారా అందే సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలు వాటిని వాడుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంపైనా తరచూ సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేసి నాలుగు రోజుల్లోపు పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు అర్బన్, ఆదోని అర్బన్ లో ఎక్కువ సంఖ్యలో పెండింగ్ ఉందని, వేగవంతం చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. అలాగే పెద్ద కడబూరు, ఆదోని, పత్తికొండ, ఆలూరు, కోసిగి, తుగ్గలి,నందవరం తదితర మండలాల్లో కూడా సర్వేను వేగవంతం చేసి పూర్తిచేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డిపివో భాస్కర్, ఆర్డీవోలు పాల్గొన్నారు.

# సిపిఐ కార్యాలయం సి ఆర్ భవన్ నందు అఖిలపక్ష రైతు సంఘా ల నాయకుల సమావేశం



**కర్నూలు నంది పత్రిక.....** సిపిఐ కార్యాలయం సి ఆర్ భవన్ నందు అఖిలపక్ష రైతు సంఘా ల నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ కాంగ్రెస్ జై కిసాన్ అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి సిపిఐ/ /రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి బొల్లవరం వెంకటస్వామి స్వరాజ్య ఐక్యవేదిక నాయకులు పోతుల శేఖర్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు సిపిఐ నగర సహాయ కార్యదర్శి చింతల మహేష్ రైతు సంఘం నాయకులు బి రాముడు పాల్గొన్నారు ఈ సందర్భంగా కె జగన్నాథం మాట్లాడుతూసమావేశ ముఖ్య ఉద్దేశం అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర ఫిబ్రవరి 7న ప్రారంభం. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దేశ వ్యాప్తంగా 40 రోజులు చేపట్టి మార్చి 19న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో ముగింపు సభ ఉంటుంది ఈ యాత్రలో కేరళ తమిళనాడు కర్ణాటక ఢిల్లీ పంజాబ్ హర్యానా రాష్ట్రాల నుంచి జాతీయ రైతు సంఘం నాయకులు ఆ యాత్రలో రావడం జరుగుతుంది ఢిల్లీలో రైతు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున సంయుక్త కిసాన్ మోర్చా 525 సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతు ఉద్యమం 13 నెలలు జరిగింది ఆ ఉద్యమంలో జాతీయ రైతు నాయకులు జల్బీర్ సింగ్ జలేవాల 130 రోజులు నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా బిజెపి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చింది మరల బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడచిన రైతు సమస్యలు అమలు చేయని కారణంగా అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టవలసి వచ్చింది ప్రధాన డిమాండ్లు వ్యవసాయ రంగానికి డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని రైతుల పండించిన అన్ని రకాల పంటలకుజ2+50 శాతం గిట్టుబాటు ధరలు కల్పించి ఆ ధరలను చట్టబద్ధం చేయాలని 2023 విద్యుత్ సవరణ చట్టాలను రద్దుచేసి ఉచిత విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని 2025 విత్తన చట్టాన్ని రద్దు చేయాలని బిజీ. రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టడం జరుగుతున్నది ఈ యాత్ర ఫిబ్రవరి 12న సాయంకాలం కర్నూలు నగరం చేరుకుంటుంది ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కర్నూలులో ఎస్టియు భవన్ నందు ఫిబ్రవరి 13న ఉదయం 10 గంటలకు రైతు సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆ సరస్సుకు పెద్ద ఎత్తున రైతు నాయకులు రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు .

# ఫిబ్రవరి 13వ తేదీన మందకృష్ణ మాదిగ రాక

**పోస్టర్స్ ఆవిష్కరణ**



**కర్నూలు నంది పత్రిక....** కర్నూల్ జిల్లా, మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలం, హాల్వి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ శుక్రవారం విచ్చేయుచున్న సందర్భంగా పోస్టర్స్ ను కర్నూలు స్థానిక అంబేద్కర్ భవన్ నందు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జీలు పులిగుంట్ల గోపి మాదిగ, దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ, విశిష్టాధితులుగా రాష్ట్ర నాయకులు రాచపూడి ఆనంద్ మాదిగ, కళామండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి కాశపోగు సూరి మాదిగ టౌన్ అధ్యక్షులు పాముల కుమార్ మాదిగ పాల్గొని పోస్టర్స్ విడుదల చేశారు అనంతరం జిల్లా ఇన్చార్జీలు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని వారు గుర్తు చేశారు అదేవిధంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ తీసుకున్న తర్వాత కర్నూలు జిల్లాకు రావడం మొట్టమొదటిసారి అని జిల్లాలో ఉండబడే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం,మండలా నాయకత్వం, గ్రామస్థాయిలో ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనీ ఆయనకు జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని వారన్నారు .ఈ కార్యక్రమంలో మల్లెపోగు చందు మాదిగ, మల్లెపోగు లక్ష్మణ్ మాదిగ, స్టాలిన్ మాదిగ, ప్రసాద్ మాదిగ,ప్రతాప్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యానికి హాజరైన బుగ్గన అర్జున్ రెడ్డి.

**బేతంచెర్ల ఫిబ్రవరి 10 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని బైటిపేట కాలనీకి చెందిన సయ్యద్ మహమ్మద్ గౌస్ కుమారుడు సయ్యద్ చాంద్ భాష & నూర్- ఎ- చెష్మి, వీరి వివాహ రిసెప్షన్ బేతంచెర్ల పట్టణంలోని ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నాడు జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ కు రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి మరియు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయతి చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, గొరుమాను కొండ గ్రామ సర్పంచ్ కోడె. వెంకటేశ్వర్లు, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి చిన్న ఎద్దులన్న, వైసిపి నాయకులు అల్తాఫ్ హుస్సేన్, రమణారెడ్డి, సురేంద్ర నాయుడు, తదితరులు వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



## చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు: భూమన కరుణాకర్ రెడ్డి

తిరుమల లడ్డూపై సిట్ ఇచ్చిన రిపోర్ట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారని ఎద్దేవా చేశారు. అందుకే కొంత మంది స్వాములను భయపెట్టి చంద్రబాబు లేఖలు రాయిస్తున్నారని ఆరోపించారు. పెద్ద జీయర్ స్వామితో బీఆర్ నాయుడు, ముద్దాడ రవిచంద్ర బలవంతంగా లేఖ రాయించారని అన్నారు.

# కర్నూల్ జిల్లాలో డ్రోన్ పెట్రోలింగ్





**సాంకేతికతతో నేరాల కట్టడి.**

**ప్రజల భద్రతే లక్ష్యం.**

**డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణ.**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

కర్నూలు నంది పత్రిక..... శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆధునిక సాంకేతికతను జోడిస్తూ జిల్లా వ్యాప్తంగా డ్రోన్ పెట్రోలింగ్ ప్రారంభించనున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళ వారం తెలిపారు. ఈ సంధర్భంగా ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ (డిజిపి ఆఫీసు ) నుండి జిల్లా పోలీసు శాఖకు కేటాయించిన 3 నూతన డ్రోన్ కెమెరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు. డే విజన్, నైట్ విజన్ డ్రోన్ కెమెరాల ద్వారా పగలు, రాత్రి నిరంతర నిఘా ఉంటుందన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని కాలేజ్ లు, స్కూల్స్ వద్ద డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా ఉంచి ఆకతాయిలను గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శక్తి టీమ్ బృందాలతో కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిని గుర్తించుటకు, బహిరంగ మద్యపానం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ డ్రోన్ల వినియోగం ఎంతో కీలకంగా మారుతుందన్నారు. డ్రోన్ల ద్వారా నేరాలు అరికట్టడం , చోరీల నివారణ, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన పర్యవేక్షణ సాధ్యమవుతుందన్నారు. సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో ఈ డ్రోన్ల తో నిఘా ను పటిష్టంగా పని చేయడానికి వీలుంటదన్నారు. ఉత్సవాలు, పండుగలు, వేడుకలు, ట్రాఫిక్ నియంత్రణకు, భారీగా ప్రజలు తరలివచ్చే సందర్భాల్లో శాంతి భద్రతలను కాపాడేందుకు ఈ సాంకేతికత మరింత దోహదపడుతుందన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా, స్మార్ట్ పోలీసింగ్ దిశగా జిల్లా పోలీసు శాఖ ముందడుగు వేస్తోందన్నారు. సీసీ కెమెరాల వినియోగంతో పాటు డ్రోన్ టెక్నాలజీని సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లాలో ప్రశాంత వాతావరణశీ కొనసాగే విధంగా గట్టి చర్యలు చేపడతామని కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, సైబర్ ల్యాబ్ సిఐ మస్తాన్ వలి, ఆర్ ఐ నారాయణ, సైబర్ ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుది దశకు కార్యాలయ సామాగ్రి తరలింపు



**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**కొత్త కార్యాలయం నుండి సేవలు ప్రారంభం**

**విలువైన సామగ్రి పర్యవేక్షణ బాధ్యత ఉద్యోగులకే..**

కర్నూలు నంది పత్రిక..... కర్నూలు నగరపాలక సంస్థ నూతన కార్యాలయం నిర్మాణంలో భాగంగా ఎన్ఆర్ పేటలోని ప్రస్తుత కార్యాలయాన్ని తాత్కాలికంగా వెంకటరమణ కాలనీలోని ఫ్రైడ్ ప్లాజాకు తరలించే ప్రక్రియ తుది దశకు చేరుకుందని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం పాత కార్యాలయం, తాత్కాలిక కార్యాలయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు, ప్రజల సౌకర్యార్థం మంత్రి టీజీ భరత్ గారి చొరవతో నూతన కార్యాలయ పనులు పునఃప్రారంభమయ్యాయని, రూ.28 కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులు 50 శాతం పైగా పూర్తయ్యాయని తెలిపారు. మూడు అంతస్తులతో నిర్మాణం జరుగుతోందని, ప్రస్తుత కార్యాలయాన్ని నూతన భవనంలో ఒక అంతస్తులో ఉంచడం వీలు కాదని, పైగా అక్కడ మిగిలిన పనులకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వెంటనే కూల్చివేత పనులు ప్రారంభించాల్సి ఉందని, తప్పనిసరి పరిస్థితుల్లో కార్యాలయాన్ని వెంకటరమణ కాలనీలో కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఫ్రైడ్ ప్లాజాకు తరలించినట్లు వెల్లడించారు. తాత్కాలిక కార్యాలయంలో రూ.86 లక్షలతో భవన ఆధునికీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. లిఫ్ట్ (ఎలివేటర్), ప్రజా మరుగుదొడ్లు, 11 గదుల్లో మరుగుదొడ్లు, 19 శీతలీకరణ యంత్రాల తరలింపు, 25 అల్యూమినియం తలుపులు, 25 కిటికీలకు ఇనుప గ్రిల్లు, ఫ్లోరింగ్, విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, అదనపు విద్యుత్ ప్లగ్ పాయింట్లు, మలమూత్ర శుద్ధి గుంత వంటి పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఏడాది తర్వాత నూతన భవనంలోకి వెళ్లే సమయంలో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ఫ్రైడ్ ప్లాజా దుకాణాలకు డిమాండ్ పెరుగుతోందన్నారు. భవనాన్ని సరికొత్త సౌకర్యాలతో తీర్చిదిద్దడం ద్వారా నిరుపయోగంగా ఉన్న దుకాణాలను లీజుకు తీసుకునేందుకు పోటీ పెరుగుతోందని, ప్రజాధనం వృథా కాకుండా పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. తాత్కాలిక కార్యాలయం నుంచి ఇప్పటికే సేవలు ప్రారంభమయ్యాయని, కీలక దస్త్రాలు, సామాగ్రి భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఇవ్వడం మంచిది కాదనే ఉద్దేశంతో వాటిని ఉద్యోగుల పర్యవేక్షణలోనే నగరపాలక సంస్థ వాహనాల్లో సిబ్బందిచే తరలింపు చేపట్టినట్లు తెలిపారు. ఏళ్ల నాటి దస్త్రాలను విభాగాల వారీగా తరలిస్తున్నామని, దాదాపు సామగ్రి మొత్తం తరలించామని, మరో రెండు రోజుల్లో పాత కార్యాలయం పూర్తిగా ఖాళీ అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్న రాముడు, డిసిపి వెంకటరమణ, సూపరింటెండెంట్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# నా గురించి పట్టించుకోరా!



బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 10: ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చిందంటే కుటుంబ సభ్యులకు చెప్పుకుంటారు. లేదా? స్నేహితులతో చెప్పుకుంటారు. మరి సమస్య జటిలంగా ఉంటే ఏ గుడికో వెళ్లి దేవునితో మొరపెట్టుకుంటారు. కానీ.. ఇక్కడ దేవుడికే కష్టం వచ్చింది. ఎవరికి చెప్పుకోవాలో తెలియక భక్తులకే మొరపెట్టు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నా గురించి కాస్త పట్టించుకోరు అంటూ ఆ శివయ్యే అర్థిస్తున్నాడు. ఇక వివరాల్లోకి వెళ్దామా! ఎప్పుడో 1800 వందల సంవత్సర కాలంలో బండి ఆత్మకూరులోని చౌడేశ్వరి ఆలయం సమీపంలో నా పేరట శివాలయం నిర్మించారు. భక్తులకు ఆరాధకునిగా ఈ శివాలయం నా పేరిట నిర్మించారు. లింగ రూపంలో ఉన్న నన్ను నా భక్తులు పూజిస్తూ ఉన్నారు. నేను ఇక్కడ ఉండి చాలా సంవత్సరాలు గడిచింది కదా! అందుకే నా నివాసం కూడా శిథిలం అయిపోయింది. ఎవరు పట్టించుకునే నాధుడే లేదు. చాలామంది భక్తులు నన్ను ఉద్ధరించాలని మదిలోనే తలచుకుంటున్నారు కానీ, నా ఆలనా పాలనా గురించి పట్టించుకోవడం లేదు. అంధకారంలో ఉన్నాను కదా! దోమలతో కూడా సహవాసం చేస్తున్నాను. నా భక్తులు దారిలో నుండి నాకు దండం పెట్టి వెళ్లిపోతున్నారు. నా నివాసం శిధిలం కావడంతో నేను వానకు తడుస్తున్నాను. కొందరు భక్తులు మాత్రం నా గుడి పరిస్థితి చూసి తాత్కాలికంగా నేను తడవకుండా నా గుడి మరమ్మత్తులు చేయించారు. అంధకారంలోనూ మగ్గుతున్నాను. ప్రతి ఏటా శివరాత్రి నాటికంటే ముందు కొందరు భక్తులు శివదీక్ష తీసుకొని నా పట్ల ప్రేమ కనపరుస్తున్నారు. తాత్కాలికంగా విద్యుత్ సరఫరాను ఏర్పాటు చేసి నేను భక్తులకు కనపడేటట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యోదయాన్ని కంటే ముందు సూర్యాస్తమయం తర్వాత నాకు అభిషేకాలు అర్చనలతో పాటు ధూప దీప నైవేద్యాలతో నాకు పూజలు జరిపిస్తున్నారు. 41 రోజులపాటు శివ దీక్షలో ఉన్న నా భక్తులు నన్ను నిత్యం పూజిస్తూ నైవేద్యాలు సమర్పిస్తుంటే, నాకెంతో సంబరంగా ఉంది. శివరాత్రి జాగారం కంటే ముందు గ్రామంలో నా ముందు నందికోలతో నా భక్తులు నాట్యం చేస్తూ ఉంటే, నేనే వచ్చి నాట్యం చేయాలన్నంత కుతూహలం కలుగుతూ ఉంటుంది. ఈ సంబరాలు,అభిషేకాలు, నైవేద్యాలు ఎంతోకాలం ఉండడం లేదు. శివరాత్రికి తప్ప తర్వాత నేను ఎవరికీ గుర్తు రావడం లేదు. చాలా సంవత్సరాల తర్వాత ఈ శివయ్య మీద ఓ భక్తుడికి దయ కలిగింది. ఆ భక్తుడి పేరు కూడా నా పేరే శివ. నా స్థితిని నా దుస్థితిని గుర్తించి నన్ను పునరుద్ధరించాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ పని ఒక్కడితోనే సాధ్యమయ్యేది కాదు కదా! నా దుస్థితిని గురించి శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి సమాచారం అందించారు. ఆయన కూడా నా భక్తుడే. ప్రతి యేటా నా పేరట శివదీక్ష తీసుకుంటారు. నాకు అర్చనలు, అభిషేకాలు చేస్తూ ఉంటారని కూడా తెలుసు. నా గురించి ఆలోచిస్తున్నారని కూడా నాకు తెలుసు. నా భక్తుడు శివ రాజశేఖర్ రెడ్డి కి అందించిన సమాచారం మేరకు బుధ వారం భక్తులందరూ తన వద్దకు వస్తే నా దుస్థితి గురించి చర్చిద్దాం మంచి నిర్ణయం తీసుకుందామని చెప్పారని విన్నాను. దీన్నిబట్టి చూస్తే భవిష్యత్తులో నాకు కూడా మంచి రోజులు వస్తున్నాయని అనిపిస్తూ ఉంది. నా పట్ల కనికరించి, నా ఇల్లు, అదే.. నా గుడి బాగు చేయిస్తే మీకు అనునిత్యం దర్శనమిస్తూ మీ బాగోగుల గురించి ఆలోచిస్తాను. చూద్దాం మరి! నా గురించి ఏమి నిర్ణయం తీసుకుంటారో వేచి చూస్తాను.



## ఆటో కార్మికుడు మృతి - ఎన్ ఎస్ ఎఫ్ చిన్న ఘన నివాళులు.

సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఆటో డ్రైవర్ షేక్ అంజన పామిడి షావలి 33 మంగళవారం గుండె పోటుతో మృతిచెందినట్లు సహచర ఆటో డ్రైవర్లు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న నేషనల్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి డి. చిన్న కోటపాడు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుడు అత్యవసర సమయంలో గర్భిణీ బాలింతలకు ఉచితంగా ఆటో సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని తెలియజేశారు. సుమారుగా 18 సంవత్సరాలు అత్యవసర సమయంలో మహిళలకు ఉచిత ఆటో సర్వీస్ అందించి నేడు తుది శ్వాస వదలడంతో పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్న మాట్లాడుతూ మృతుడికి భార్య కూతురు కుమారుడు ఉన్నారని చిన్న వయసులోనే మృతి చెందిన అంజన పామిడి షావలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ ఇచ్చేశారు.



# నారాయణ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

కర్నూలు నంది పత్రిక....... నారాయణ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు ఇటీవల నగరంలోని నారాయణ పాఠశాలలో సీలింగ్ ఫ్యాన్ పడి ఏడవ తరగతి చదువుతున్నటువంటి సాయిచరణ్ అనే విద్యార్థి తీవ్ర గాయాలు కావడం బాధాకరమని ఆయన తెలిపారు తక్షణమే నగరంలోని మాధవ నగర్ లో ఉన్న నారాయణ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని మరియు మంగళవారం కర్నూల్ నగరంలోని బండి మిట్ట సమీపంలో ప్రభుత్వ పాఠశాలలో మంటలు చెలరేగి మూడవ తరగతి చదువుతున్న విద్యార్థినికి గాయాలు కావడం బాధాకరమైన విషయమని తెలిపారు ఆ విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించేలా చొరవ తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు.

## నిర్దేశించిన గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి.**



కర్నూలు, నంది పత్రిక.....హౌసింగ్ లే ఔట్ లో చేపడుతున్న గృహ నిర్మాణాలను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హౌసింగ్ ఇంజినీర్ లను ఆదేశించారు.మంగళవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని హౌసింగ్ లేఔట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దకడుబూరు మండల కేంద్రంలోని హౌసింగ్ లే ఔట్ లో ఆప్షన్3 కింద చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచడంతో పాటు పనుల్లో నాణ్యతను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. అధికారులు, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేస్తేనే ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలో పురోగతి వస్తుంది కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, తహసీల్దార్ గీత ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అసత్య ప్రచారం తగదు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు నంది పత్రిక.... నగరంలోని శ్రీనివాస నగర్, స్టాంటన్ కాంపౌండ్ పరిధిలోని సర్వే నంబర్ 123లో అనుమతులు లేకుండా చేపట్టిన భవన నిర్మాణ పనులను నిలిపివేయడంపై కొందరు అసత్య ప్రచారం చేయడం తగదని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. గతేడాది డిసెంబర్‌లోనే అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని రెండు సార్లు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సరైన పత్రాలను సమర్పించి అధికారిక అనుమతులు పొందాలని సంబంధిత వ్యక్తులను కూడా కోరినట్లు పేర్కొన్నారు. ఈ నెల 4న ఏపిడిపిఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని లిఖితపూర్వకంగా ఎండార్స్‌మెంట్ కూడా ఇచ్చినట్లు వెల్లడించారు. చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని కమిషనర్ హితవు పలికారు.

# ఈనెల 12న జరిగే.దేశవ్యాప్త సమ్మె ను. జయప్రదం చేయాలని ఆటో ర్యాలీ

కర్నూలు నంది పత్రిక...... దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను నేల 12 జరిగే ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకి ఆటో కార్మికులు సంపూర్ణంగా మద్దతు తెలియజేయడం జరిగినది మంగళవారం నాడు. రాజ్ విహార్ నుండి సి క్యాంప్ చెక్ పోస్ట్ దాకా ఆటో కార్మికులు ఆటో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్ సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ఐఎఫ్టియు నాయకులు సురేష్. జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా బి వెంకటేష్ ఆర్ ప్రభాకర్ ఈశ్వర్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న రైతు కార్మిక సంఘాలు చేస్తున్నటువంటి సమ్మెకు ఆటో కార్మికులం కూడా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ఈరోజు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో చంద్రబాబు అధికారం రాకముందుకు ఆటో కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ తో. కూడుకున్న.సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా ఎటువంటి షరతులు లేకుండా వాహన మిత్ర అమలు చేస్తామని హామీ ఇచ్చినటువంటి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కడం జరిగింది రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసి అప్పటినుండి ఆటో కార్మికులకు జీవన ఉపాధి చాలా ఇబ్బంది అయినది. ఆటో కార్మికులు పిల్లలకు చదువులకు డబ్బులు లేక చాలా తీవ్రమైన ఇబ్బందులు పాలవుతున్నారని వారు అన్నారు. ఆటో కార్మికులు . కావున రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను దృష్టిలో ఉంచుకొని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా సొంత గృహాలు ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు ఉచిత విద్యను అందించాలని అదేవిధంగా ఆటోనగర్ ఏర్పాటు చేసి చెయ్యాలని. ఆటో కార్మికులకు నెలకు జీవన ఉపాధి కింద ప్రతి ఆటో కార్మికునికి నెలకు 10.000.వేల రూపాయలు ఇచ్చి.రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి షరతులు లేకుండా వాహన మిత్ర ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాహన మిత్ర తక్షణమే అమలు చేయాలని జీవో నెంబర్ 21 31ని రద్దు చేయాలని పాత లైసెన్సులను యధావిదంగా ఉండేవిధంగా అమలు చేయాలని దేశవ్యాప్తంగా ఈనెల 12న జరిగే సమ్మెలో ఆటో కార్మికులు కర్నూలు నగరంలో సంపూర్ణంగా ఆటోలు స్వచ్ఛందంగా ఆటోలను. బంద్ చేస్తున్నాము అందుకే సమ్మెను ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలోని ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆర్ కృష్ణారెడ్డి రాము. సహాయ కార్యదర్శులు నాగరాజ్. ఈశ్వర్ రెడ్డి అబ్బాస్ రత్నం షేక్షావలి కొండల్ రమణ శీను ఐ ఎఫ్ టివి నాయకులు సురేష్ నాయక్ సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి కుమార్



# ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీడీఓ మేరి**

**కొత్తపల్లి – నంది పత్రిక** మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఈనెల 16 వతేది నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాలకోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆధార్ అప్డేట్, పుట్టినతేది, అడ్రస్ మార్పు, పేర్లలో తప్పులు సరిచేసుకొనేందుకు ఈ మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 16,17 తేదీల్లో దుద్యాల జెడ్పీహెచ్ఎస్, 18న కొత్తపల్లి జిల్లాపరిషత్ హైసూల్నందు,. 19వ తేదిన ముసలిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, 20 న గువ్వలకుంట్ల జెడ్పీహెచ్ఎస్ నందు ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## దళితులపై దాడులపై కమిటీ ఏర్పాటు

### కడప జిల్లాలో పర్యటనకు ఎస్సీ కమిషన్ చైర్మన్ హామీ



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 10(నంది పత్రిక):** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్‌ను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిసి దళితులపై వరుసగా జరుగుతున్న హత్యలు, దౌర్జన్యాలు, దాడుల అంశాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలో జరిగిన జంట హత్యల ఘటనతో పాటు దళితులకు జరుగుతున్న అన్యాయాలపై సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్ వెంటనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, జిల్లా కలెక్టర్ మరియు కడప జిల్లా ఎస్పీ ద్వారా విచారణ జరిపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో కడప జిల్లాలో పర్యటించి బాధిత కుటుంబాలను కలుసుకుని న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా పరిగణిస్తోందని తెలిపారు. దళితుల హక్కుల పరిరక్షణ కోసం ఎస్సీ కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో ముందుకు తీసుకొనిపోవాలి.

**ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించాలి.**

**ప్రకృతి వ్యవసాయాన్ని సంఘాల ద్వారా విస్తరించాలి.**



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 10 ( నంది పత్రిక ).** ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామస్థాయిలో ముందుకు తీసుకొనిపోయి ,రైతులకు అవగాహన కల్పించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు ప్రోత్సహించాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. సెర్ఫ్ , ఆర్ వై ఎస్ ఎస్ సమన్వయ శిక్షణ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆహారంపోషణగృహోపాధి అంశాలపై రెండు రోజుల జిల్లా స్థాయి సమన్వయ శిక్షణ కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పోషణ భద్రత సాధించడంలో సమన్వయం అత్యంత కీలకం అని పేర్కొన్నారు. ఫుడ్ బాస్కెట్, న్యూట్రి గార్డెన్స్, న్యూట్రి ఎంటర్‌ప్రైజెస్ వంటి కార్యక్రమాలను గ్రామ స్థాయిలో బాధ్యతతో, సమన్వయంతో అమలు చేయాలని, ప్రతి లబ్ధిదారుని సరైన విధంగా గుర్తించి నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అలాగే ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఏ డి పి ఎం సలాం మాట్లాడుతూ సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో ఎలా ముందుకు తీసుకెళ్లాలి, రైతులకు అవగాహన కల్పించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారు. మొదటి రోజు శిక్షణలో ఆరోగ్యంపోషణ కార్యకలాపాల అవగాహన, ఫుడ్ బాస్కెట్ అమలు విధానం, కమ్యూనిటీ పాత్రలు, బాధ్యతలు, గ్రామ స్థాయి ప్రణాళిక, అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని సంఘాల ద్వారా విస్తరించే విధానాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఫీల్డ్‌లో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై పాల్గొన్నవారితో పరస్పర చర్చలు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిపిఎం పుణ్యవతి గారు, అడిషనల్ డిపిఎం సలాం గారు, నాలుగు మండలాల ఏపీఎంలు, సి.సి లు,వి ఓ యెస్ ,వి ఓఓ బి లు, హెల్త్ సబ్ కమిటీ సభ్యులు, డిస్ట్రిక్ట్ యాంకర్ ,మార్కెటింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కత్తెర పురుగు నివారణకు కిసాన్ డ్రోన్లు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 10:** మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణకు కిసాన్ డ్రోన్లను వినియోగించడం ద్వారా ఉధృతిని తగ్గించవచ్చునని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో రబీలో సాగుచేసిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. కత్తెర పురుగు ఉధృతిని పురుగు కలిగించే నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు విత్తిన దశ నుండి పంట పోత వరకు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మొక్కజొన్న పంటను కత్తెర పురుగు బారి నుండి సంరక్షించుకోవాలని మొక్కజొన్నను రబీలో ఆలస్యంగా విత్తుకునే పంటలో పురుగు ఉధృతి చాలా తక్కువగా ఉంటుంది గనుక కంచే పంటగా లేదా అంతర పంటగా నైపయర్ గడ్డిని వేసుకుంటే ఉధృతి తగ్గుతుందని అన్నారు. విత్తనం విత్తిన వారం రోజుల కు ఎకరా పొలంలో 8 –10 లింగాకర్షణ బుట్టలు అమర్చి ఉధృతిని గమనించి వేప నూనె ఐదు మిల్లీలీటర్లు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేస్తే తొలిదశలో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చునని అన్నారు. ప్రతి రెండు మూడు రోజులకు పొలాన్ని పరీక్షించి గుడ్లు, లద్దె పురుగుల సమూహాలను ఏరి నాశనం చేయాలని ఆయన తెలిపారు విత్తి న ఏడు ఎనిమిది రోజులకు ట్రైకో గ్రామ జదనికలను, ట్రైకో కార్డుల ద్వారా పొలంలో వదలాలని అన్నారు. దీని టెలినమస్ వంటి గుడ్డు పరాశ జీవులను కూడా పొలంలో వదలవచ్చునని అన్నారు. సహజ మిత్రులైన సాక్షినిబ్లడ్ బీటిల్స్ ద్వారా ఉధృతిని తగ్గించవచ్చునని అన్నారు. మూడవ దశ లద్యపురుగుల ఆకర్షించడానికి విష ఎర్రలను సాయంత్రం వేళలో పొలంలో అక్కడక్కడ ఉంచాలని అన్నారు. విషపు యెర తయారీకి పది కిలోల తవుడుకు రెండు కిలోల బెల్లం కలిపి రాత్రంతా పులియపెట్టి ఉదయం, 500 మిల్లి మీటర్ల మోనోక్రోటోఫాస్ లేదా 300 గ్రాముల తయోడికార్న్, మందులు కలిపి పొలంలో ఉంచాలని అన్నారు. మందులు పిచికారి చేసేటప్పుడు మొక్కజొన్న మొవ్వ సుడులు బాగా తడిచేలా పిచ్చికారి చేయాలని అన్నారు. పురుగుల మందులు పిచికారి కొరకు ఫార్మర్ యాప్ ద్వారా కిసాన్ట్రోలర్ బుక్ చేసుకుని తక్కువ ఖర్చుతో పిచికారి చేసుకోవాలని రైతులను కోరారు మరింత సూచనలు సలహాల కొరకు సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని పేద వ్యవసాయ అధికారిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు ఏఈఓ సాయి, హిమబిందు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి రుణాలు పంపిణీ...

**చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి..**



**నంద్యాల సిటీ బ్యూరో 10 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని శిల్పా సేవ సమితి లో అతి తక్కువ వడ్డీ రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం 10:30 గంటలకు నంద్యాల నియోజకవర్గంలోని 140 మంది మహిళలకు దాదాపు 23 లక్షల రూపాయల రుణాలను పంపిణీ చేయడం ద్వారా, మహిళలకు ఒకేసారి ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. నాగిని రవి సింగారెడ్డి రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గెలుపు ఓటములకు సమానంగా మహిళలకు రుణాలను పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా మహిళాలు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, ఆర్థికంగా స్థిరపడటానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు . ఈ విధంగా ఎక్కువ వడ్డీ భారం లేకుండా రుణాలను అందించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళా సాధికారతకు బలమైన మద్దతు లభించినట్లు అవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా నంద్యాల నియోజకవర్గంలోని మహిళలకు కొత్త ఉత్సాహం లభించి, ఆర్థిక ప్రగతి వైపు పయనించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణమ్మ, బ్యాంక్ మేనేజర్ హరి లీల, సేవా సమితి సభ్యులు లక్ష్మీనారాయణ, సహదేవుడు, బ్యాంక్ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు..



# రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు గంట ముందస్తు అనుమతి

**రంజాన్ రోజుల్లో ప్రార్థనల కోసం వెసులుబాటు**

**ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వ తేదీ వరకు అనుమతి**

**సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్**



**అమరావతి .(నంది పత్రిక ):ఫిబ్రవరి 10.** రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు/పాఠశాలలలో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు.

ఈ మేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో తప్ప, రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు

**-గౌరవ వేతనం చెల్లింపుల కోసం రూ. 5.91 కోట్లు మంజూరు**

**-న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



**అమరావతి . (నంది పత్రిక ):ఫిబ్రవరి 10:** రాష్ట్రవ్యాప్తంగా న్యాయశాఖలో 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పారా లీగల్ పోస్టులు మంజూరు విషయాన్ని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పోలీస్ సర్కిల్ కి ఒక పారా లీగల్ వాలంటీర్ పోస్టు ప్రకారం, మొత్తం 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వు లు జారీ చేయడం జరిగిందన్నారు. పిల్లల మిస్సింగ్ కేసులు, వారిపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసులలో పోలీసులకు, న్యాయసేవా సంస్థలకు సహాయకులుగా పారా లీగల్ పోస్టులలో వాలంటీర్ లుగా ఉన్నవారు విధులు నిర్వహిస్తారని తెలిపారు. వీరికి రోజుకు రూ.750 రూపాయల ప్రకారం గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో గౌరవ వేతనం చెల్లించడానికి రూ.5.91 కోట్లు మొత్తాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

## వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో భారత్ పైపైకి!

వ్యాపార సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో గత ఐదేళ్లలో భారత్ ఏకంగా 79 ర్యాంకులు మెరుగుపరుచుకుంది. ఈ విషయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. వరల్డ్ బ్యాంక్ గ్రూప్ గతంలో ప్రచురించిన ర్యాంకింగ్స్‌లో ఈ పురోగతి నమోదైందని ఆయన తెలిపారు. వరల్డ్ బ్యాంక్ 2020లో 'డూయింగ్ బిజినెస్ రిపోర్ట్' (ఐదీ=)ను నిలిపివేసిందని, దాని స్థానంలో 2024లో 'బీ–రెడీ' పేరుతో కొత్త అసెస్‌మెంట్‌ను ప్రారంభించిందని మంత్రి తెలిపారు. 180 దేశాల్లో వ్యాపార జీవితచక్రంలోని 10 అంశాల ప్రాతిపదికన ఈ అంచనా ఉంటుందని చెప్పారు. 2026లో విడుదల కానున్న మూడో బీ–రెడీ నివేదికలో భారత్‌ను కూడా చేర్చనున్నట్టు ఆయన వివరించారు. దేశంలో వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించేందుకు పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (ఖా××) పలు చర్యలు చేపట్టిందని జితిన్ ప్రసాద అన్నారు. ఇందులో భాగంగా 2014లో 'వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక' (దీ=ఖా)ను ప్రారంభించినట్టు తెలిపారు. సింగిల్ విండో వ్యవస్థలు, భవన నిర్మాణ అనుమతుల సరళీకరణ, డిజిటల్ సేవలు వంటివి ఇందులో భాగమని పేర్కొన్నారు. ఈ ప్రణాళిక కింద ఇప్పటివరకు ఏడుసార్లు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేసినట్టు మంత్రి వివరించారు. దీని ద్వారా రాష్ట్రాల స్థాయిలో 9,700కు పైగా సంస్కరణలు అమలయ్యాయని తెలిపారు. అంతేకాకుండా, 2020లో ప్రారంభించిన 'నిబంధనల భారం తగ్గింపు' కార్యక్రమం కింద వ్యాపారాలు, పౌరులపై భారం మోపుతున్న 47,000కు పైగా నిబంధనలను గత ఐదేళ్లలో తగ్గించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

## రైతుల ప్రయోజనార్థం రైతు యాప్

**- పంట నమోదు పూర్తి అయిన రైతులు వేలిముద్ర తప్పనిసరి.**

**- ఎ వో ఆమీరున్నిసా బేగం**



**కొత్తపల్లి – నంది పత్రిక :** రైతులు ప్రభుత్వం అందించే వివిధ ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ అప్లికేషన్ యాప్ ఒక తప్పనిసరి వేదిక అని ఎ వో ఆమీరున్నిసా బేగం అన్నారు ఈ సందర్బంగా మాట్లాడుతూ రాష్ట్రంలో స్మార్ట్ మొబైల్ ఫోన్ కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ అప్లికేషన్ ను డౌన్లోడ్ చేసి నమోదు ప్రక్రియను పూర్తి చేయవలసిన అవసరం ఉందని నమోదుకు మొదటగా ఎ పి ఐ ఎం ఎస్ అనే ఆప్ డౌన్లోడ్ చేసుకొని ఆ తర్వాత రైతు నమోదు అనే ఆప్షన్ తీసుకోవాలి. తదుపరి మీ యొక్క ఆధార్ నంబరు నమోదు చేసి యం -పిన్ క్రియేట్ చేసుకోవాలి. అలా చేసిన తర్వాత మరియొకసారి మీ ఆధార్ మరియు యం -పిన్ తో లాగిన్ అయి వ్యవసాయానికి సంబంధించి వివిధ రకాలు సేవలు అందులో అందుబాటులో ఉంటాయిన్నార1. వ్యవసాయ నోటిఫికేషన్లు 2. ముందస్తు చీడపీడల సమాచార వివరములు 3. మార్కెట్ పంట ధరలు4. వార్తలు మరియు ప్రకటనలు5. ముఖ్యమైన అధికారుల వివరాలు6. పంట నష్టము7. మీ అభిప్రాయము8. ప్రభుత్వ ప్రయోజనములు ఈ యొక్క యాప్ నందు అందించబడుతుంది. యాప్ ను స్మార్ట్ మొబైల్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ అప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలియచేసారు. పంట నమోదు పూర్తి అయిన రైతులు ఇకేవైసీ మీ మొబైల్ కి మెసేజ్ ద్వారా వస్తుంది. రైతు స్వంతగా లేదా రైతు సేవ కేంద్రాల ద్వారా ఇకేవైసీ పూర్తిచేసుకోవాలన్నారు

## వరల్డ్ కప్ రికార్డు నెలకొల్పిన న్యూజిలాండ్ ఓపెనర్లు

టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ తమ జైత్రయాత్రను కొనసాగించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా మంగళవారం జరిగిన గ్రూప్–సి మ్యాచ్‌లో, యూఏఈపై 10 వికెట్ల తేడాతో రికార్డు విజయాన్ని నమోదు చేసింది. కివీస్ ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి, టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పి చరిత్ర సృష్టించారు. ఈ విజయంతో చెన్నైలో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ గెలిచిన కివీస్, గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. యూఏఈ నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ కేవలం 15.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఆరంభం నుంచే యూఏఈ బౌలర్లపై విరుచుకుపడిన సీఫెర్ట్ (42 బంతుల్లో 89 నాటౌట్), అలెన్ (50 బంతుల్లో 84 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు.

## అంగన్ వాడి భవనాలకు స్థలాల గుర్తింపు

**ఒకటవ అంగన్వాడి సెంటర్ కు స్థలం దానం చేసిన ఎంపీటీసీ కమతం జయరామిరెడ్డి**



**శిరివెళ్ల (నంది పత్రిక) :-** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 8 అంగన్వాడి భవన నిర్మాణాలకు స్థలాలను గుర్తించి ఎంపిక చేసినట్లు టిడిపి నేత ఎంపీటీసీ కమతం జయరామిరెడ్డి పేర్కొన్నారు ఒకటవ సెంటర్ కు సంబంధించి అంగన్వాడి భవనానికి ఎంపీటీసీ కమతం జయరామిరెడ్డి స్థలాన్ని దానం చేసినట్లు గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. రెండు సెంటర్లు మినహా మిగిలిన కేంద్రాలకు ప్రభుత్వ మరియు పంచాయతీ స్థలాలను గుర్తించి నివేదిక తయారుచేసి సిడిపిఓ కు పంపినట్లు ఎంపీటీసీ జయరాం రెడ్డి తెలిపారు 2018 శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారు నాడు మంత్రి గా ఉన్న హయాంలోనే స్థలాలను గుర్తించే పనిలో ఉండగా 2019 ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం వల్ల అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు లేకుండా పోయాయని జయరాం రెడ్డి తెలియజేశారు. శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడం పట్ల బాడుగ రూపంలో ప్రభుత్వ రెవెన్యూ ఆదాయానికి గండి పడుతూ వస్తున్నదని అన్నారు. ప్రస్తుతం స్థలాల గుర్తింపు ఎంపిక సిద్ధం చేసి నివేదిక పంపినట్లు తెలియజేశారు . శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు నిధులు విడుదల కాగానే నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సర్వేయర్లు, గ్రామపంచాయతీ అధికారులు సంయుక్తంగా నివేదిక తయారు చేసి పంపినట్లు ఎం.పి.టి.సి., జయరామిరెడ్డి తెలియజేశారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ





### - రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 10. (నంది పత్రిక ):ఫిబ్రవరి 12వ తేదీ జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు నంద్యాల మండలం బిల్లాలాపురం గ్రామం నుండి బైక్ యాత్ర ను ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి గారు ప్రారంభించారు అనంతరం బిల్లాల్లా పురం గ్రామంలో జరిగిన సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాల వెంకట్ అధ్యక్షత వహించగా బైక్ యాత్ర ప్రారంభించి అనంతరం జరిగిన సభ లో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీ ఉద్యమం సందర్భంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు అమలు పరచకుండా మోడీ ప్రభుత్వం రైతువంగాన్ని మరోసారి మోసగించిందని రైతులు పండించిన పంటకు మద్దతు ధర అమలు చట్టం గురించి మాట్లాడం మానేసి ఎరువుల మీద సబ్సిడీలు తగ్గించి ఎరువుల ధరలు పెంచారని రైతులకు వ్యతిరేకంగా విత్తన చట్టం విద్యుత్ చట్టాల్లో మార్పులు చేస్తుందని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా ఆ పథకాన్ని పేరు మార్చి జి రాంజీ పేరుతో జాతిపిత మహాత్మా గాంధీ పేరును తీసేసి గాంధీని చంపిన గాడ్సే వారసుల పేరు అయినా జిరాంజీ పేరును పెట్టడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అని ఈ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నంలో భాగంగానే గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం ఉపాధి పనులకు నిధులు ఇచ్చేది అని ఇప్పుడు పేరు మార్చి 60 శాతం మాత్రమే నిధులు కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇచ్చే లాగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు చేయటం గ్రామీణ పేదలకు ఈ పథకాన్ని దూరం చేయడమేనని దీనికి వ్యతిరేకంగా ఉపాధి కూలీలంతా దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని అలాగే బ్రిటిష్ ప్రభుత్వం నుంచి పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కోళ్లుగా మార్చి ఈ దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గాన్ని ఉద్యోగులను బడా పారిశ్రామికవేత్తలకు కట్టు బానిసల్లాగా మార్చే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఈ నాలుగు కోడ్స్ అమలు అయితే కార్మికులకు ఉద్యోగులకు యూనియన్లు పెట్టుకునే హక్కు లేదు వేతనాలు పెంచమని హక్కు లేదు పని గంటలు అడిగే హక్కు లేదు కార్మికులను బానిసలుగా చేయటమే కేంద్ర ప్రభుత్వం పరమావధిగా చేస్తుందని దీనికి వ్యతిరేకంగా ఉద్యోగ కార్మిక ప్రజలు అందరూ ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ జాత కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రామచంద్రుడు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాయక్ సిఐటియు జిల్లా నాయకులు రత్నమయ్య రైతు సంఘం ఉపాధ్యక్షులు సురేష్ శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చెన్నయ్య కరిముల్లా కౌల్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మార్కు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బండి రత్నమయ్య నాయకులు కృష్ణ, బిల్లలాపురం గ్రామ నాయకులు ప్రభుదాసు, రామకృష్ణ, సంజీవ రాయుడు తిరుపతమ్మ, ఏలియా గ్రేస్ అమ్మ, ప్రభావతి, డేవిడ్ కులాయప్ప నరసింహులు రాజు లతోపాటు గ్రామంలో మహిళలు కార్మికులు పాల్గొన్నారు అనంతరం ఈ బైక్ ప్రచారం పెద్ద కొట్టాల, అయ్యలూరు, చాబోలు, టేక్కే, సంబరం నాగలారం పసురపాడు గోస్పాడు మండలంలోని గ్రామాలు మిట్నాల పుసులూరు పాండురంగాపురం, చాపిరేవుల గ్రామాల్లో మోటార్ సైకిల్ ద్వారా ప్రచారం నిర్వహించి ఫిబ్రవరి 12వ తేదీ జరుగు దేశ వ్యాప్త సమ్మె కరపత్రాలు వాల్ పోస్టర్లు పంచుతూ సమ్మెను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.



## యం. ఘణపురంనందు ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





పగిడ్యాల. ఫిబ్రవరి 10 . (నంది పత్రిక ):తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో పగిడ్యాల మండలం, యం. ఘణపురం గ్రామంలోని శివాలయం నందు మంగళవారం ఐదురోజుల ధార్మిక కార్యక్రమాలను తి.తి.దే. ఉమ్మడి జిల్లాల కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు శనివారం ఆంజనేయస్వామి దేవస్థానం నందు భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా మొదటిరోజు శ్రీమద్రామాయణంపై జి. వేంకట రమణయ్య ఉపన్యసించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, సర్పంచ్ పి.ప్రతాప్ రెడ్డి, బి.ప్రభాకర్ రెడ్డి, బి విజయభాస్కర్ రెడ్డి, కె.ఎల్లయ్య, జి.చంద్రన్న, కె.వెంకటేశ్వర్లు, జి శివన్న, కె.నాగ మల్లయ్య, బి రాంభూపాల్ రెడ్డి, కె.మల్లయ్య కె చిన్న వెంకటేశ్వర్లు, జి వెంకటస్వామి, సి.వి రాంరెడ్డి, కే శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పిఎంజెఓ మెడికల్ షాప్ కు రాంకో సిమెంట్స్ రూ.3 లక్షల విరాళం



నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 10(నంది పత్రిక):- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో త్వరలో ప్రారంభించనున్న ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాప్ ఏర్పాటు కోసం కొలిమిగుండ్లలోని రాంకో సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం రూ.3 లక్షల విరాళాన్ని అందజేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచన మేరకు ఈ విరాళాన్ని అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదలకు అతి తక్కువ ధరకే నాణ్యమైన మందులు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తుండగా, అందులో భాగంగా నంద్యాలలో ఈ మెడికల్ షాప్‌ను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంకో సిమెంట్స్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కే. శోభన్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు సామాజిక బాధ్యతలో భాగంగా ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, కలెక్టర్ కార్యాలయ ఏవో శుభకర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



### 119 సంవత్సరాల వయసు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలు తప్పనిసరి

నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 10(నంది పత్రిక):- పిల్లల్లో సాధారణంగా కనిపించే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, నీరసం, ఆందోళన, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలకు కడుపులో నులిపురుగులు చేరడమే ప్రధాన కారణమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఫిబ్రవరి 17వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఫిబ్రవరి 17న నిర్వహించనున్న నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు, ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా 119 సంవత్సరాల వయసు గల పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలు మింగించబడతాయని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్, డిగ్రీ కళాశాలలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు, చదువుకు దూరంగా ఉన్న 619 సంవత్సరాల వయసు పిల్లలకు కూడా ఈ మాత్రలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రామాల్లోని ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయిన 15 సంవత్సరాల చిన్నారులకు మధ్యాహ్న భోజనం చేసిన అరగంట తరువాత మాత్రలు మింగించనున్నట్లు తెలిపారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ లలిత మాట్లాడుతూ, మాత్రలను చప్పరించి నమిలి మింగే విధంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందించారు. జిల్లాలో మొత్తం 119 సంవత్సరాల వయసు గల 4,38,475 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమ అధికారి డాక్టర్ కాంతారావు తెలిపారు. ఫిబ్రవరి 17న పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని అన్ని విద్యా సంస్థలను స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సందర్శించి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బందితో సమన్వయంతో మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు మింగించడంతో పాటు, నులిపురుగుల నిర్మూలన ప్రాముఖ్యత, మాత్రల ఉపయోగాలు, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శారదా, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ లలిత, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కాంతారావు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి పామన్న, జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి, ఐసీడీఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా ఇంటర్మీడియట్ మరియు వృత్తి విద్యాధికారి శంకర నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఉసేనయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురప్ప, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, వీరన్నతో పాటు ఇతర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నేడు లూర్ధుమాత మహోత్సవం..

### ప్రధానార్చకులుగా హాజరు కానున్న కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేస్..

### నగర ప్రజలందరికీ ఆహ్వానం పలికిన చర్చి ఫాదర్ కె. ప్రతాప్ రెడ్డి

కర్నూలు నంది పత్రిక..... నేడు జరగబోయే పరిశుద్ధ లూర్ధుమాత మహోత్సవానికి నగర పౌరులందరూ హాజరై, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనాలని పరిశుద్ధ లూర్ధుమాత కథిడ్రల్ చర్చి (బిషప్ చర్చి) ఫాదర్ కె. ప్రతాప్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్కాడుతూ ఈ మహోత్సవానికి కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ ప్రాధానార్చకులుగా హాజరవుతారని తెలిపారు. ఫ్రాన్స్ దేశంలోని లూర్ధు నగరంలో 1858 ఫిబ్రవరి 11న మేరిమాత బెర్నదెత్ అనే నిరక్షరాస్య బాలికకు ప్రత్యక్షమై ప్రపంచశాంతి కోసం ప్రార్థించుమని కోరిందని, ఆ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు గొప్ప పండుగ నిర్వహిస్తారని తెలిపారు. మన కర్నూలు నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్ లో లూర్ధుమాత పేరుమీద నిర్మాణమైన లూర్ధుమాత కథిడ్రల్ చర్చిలో ఏటా ఘనంగా మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది మహోత్సవంలో భాగంగా బుధవారం సాయంత్రం 5:00 గంటలకు సీ.క్యాంపు సెంటర్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ మీదుగా కథిడ్రల్ వరకు మేరీమాత స్వరూపంతో ఊరేగింపు నిర్వహిస్తామని అనంతరం బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ మరియు ఫాదర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాదర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిందే.

### 12వ తేదీ జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి సిద్ధం కండి. బైకు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు జి.సేబారాణి.

బేతంచెర్ల ఫిబ్రవరి 10 ( నంది పత్రిక). కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కు కాలరాసే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేసిన విధానాన్ని కచ్చితంగా రద్దు చేయాలని, అందుకోసం ఈనెల 12వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి ప్రతి కార్మికుడు,మేధావులు కదలి రావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు జి. షేబారాణి పిలుపునిచ్చారు. బేతంచెర్ల మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసు నుండి భారత్ బేకరీ ఏరియా,కొత్త బస్టాండ్, ఆటోనగర్, హనుమాన్ నగర్, శ్రీనగర్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, సంజీవ నగర్, దుర్గా పేట, తాసిల్ పేట, అమ్మవారి శాల, గౌరి పేట, అంగళ్ళ బజార్, పాత బస్టాండ్ మీదుగా బైక్ ర్యాలీని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య సిఐటియు జెండాను ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల కాలంగా ఎన్నో పోరాటాలు చేసి ఎంతోమంది కార్మికులు అశువులు బాసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను భారతదేశంలో మూడవసారి అధికారులకు వచ్చినటువంటి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేవలం నాలుగు లేబర్ కోడ్లుగా చట్టాలు చేయడం చాలా దారుణమని వారు అన్నారు. పార్లమెంటులో అధిక బలం ఉన్న లోక్ సభలో లేబర్ కోడ్లు చట్టాన్ని అమలు చేసుకొని, దొడ్డిదారిన రాజ్యసభలో కూడా అమలు పరచు కోవడానికి సిద్ధం కావడం అంటే, కార్మికుల పట్ల,వారి జీవితాల పట్ల ఏమాత్రం కనికరం లేని కర్కశమైన ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించు కునేంతవరకు సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, మరియు ప్రజా సంఘాలను కలుపుకొని 12వ తేదీ జరగబోతున్న సార్వత్రిక సమ్మెతో పాలక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పడానికై, ప్రతి ఒక్కరు కదలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి రామాంజనేయులు, ఎస్ ఖాజా బాషా, అంగన్వాడి నాయకులు షేబారాణి,రమాదేవి, ఆటో మద్దిలేటి స్వామి,రామకృష్ణ,ఎస్ కే భాష,జె. శ్రీనివాసులు, రషీద్,లోకేష్,మద్దిలేటి స్వామి,వెంకటరమణ,టింగు, నాగరాజు, వెంకటస్వామి,రూల్స్ మద్దిలేటి,షఫీ,కుమార్,మధు, నరసింహులు,వెంకటేశ్వర్లు,మక్బుల్,, ఎర్రన్న, పాల్గొన్నారు.




## ఆర్ బి ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు ఆర్థిక అక్షరాస్యత

### జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్

### ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు

నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 10(నంది పత్రిక):- భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కలెక్టరేట్ ఏవో సుభాకర్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, ఆర్సేటి డైరెక్టర్ అరుణ కుమారి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



## ఎన్నికలకు సర్వం సిద్ధం, సామాగ్రితో బయలుదేరిన సిబ్బంది.





**కేసముద్రం, ఫిబ్రవరి 10(నంది పత్రిక):**బుధవారం జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డోర్నకల్ నిర్మల హైస్కూల్, రైల్వే హాస్పిటల్, కేసముద్రం ఏఎంసీ మార్కెట్, తొర్రూరు ఆర్యభట్ట హైస్కూల్, మరిపెడ సెంట్ అగస్టీన్ హైస్కూల్ తదితర డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి ఎన్నికల సామాగ్రి తీసుకొని పోలింగ్ సిబ్బంది బయలు దేరారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్, వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు స్వయంగా పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.



## డిగ్రీ విద్యతో ఉజ్వల భవిష్యత్... ప్రిన్సిపాల్



**బనగానపల్లె ఫిబ్రవరి 10నంది పత్రిక** ఇంటర్ తరువాత డిగ్రీ ని అభ్యసించడం ద్వారా మంచి భవిషత్తు ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ గౌస్ తెలిపారు.మంగళవారం బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజికా సహకారం అందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, అనుభవాత్మక విద్యా విధానం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ అవకాశాలు గురించి వివరించారు. విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడం ద్వారా తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యలిలి పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కౌసల్య దేవి, డా. నీతమ్మ, రామన్న, ఫైహిమ్స్, మాధవి పాల్గొని విద్యార్థులకు కళాశాలలో అందుబాటులో ఉన్న లైబ్రరీ, ల్యాబొరేటరీలు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఎన్‌సీసీ/ఎన్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలు, క్రీడా సదుపాయాలు, వివిధ కోర్సులు, విద్యార్థి శిష్యవృత్తులు, ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు డిగ్రీలో చేరి ఉన్నత విద్యను కొనసాగించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, భవిష్యత్తులో స్థిరమైన కెరీర్ ఏర్పరుచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అందించే అన్ని సౌకర్యాలు మరియు వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, డిగ్రీ కళాశాల బృందం పాల్గొన్నారు.



## ఆర్థిక స్వేచ్ఛలో పాకిస్థాన్ ర్యాంక్ ఎంతో తెలుసా?

పొరుగుదేశం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని మరో అంతర్జాతీయ నివేదిక స్పష్టం చేసింది. అమెరికాకు చెందిన హెరిటేజ్ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన 2025 ఆర్థిక స్వేచ్ఛ సూచీలో (×అవవ× శీట జుఒశీఅశీఎఱఒ ఖీతీవవసశీఎ) పాకిస్థాన్ 'అణచివేతకు గురైన' (తీవజూతీవంంవస) ఆర్థిక వ్యవస్థగా వర్గీకరించబడింది. మొత్తం 184 దేశాల జాబితాలో 100 పాయింట్లకు గాను కేవలం 49.1 స్కోరుతో పాక్ 150వ స్థానంలో నిలిచింది. ఆర్థిక సంస్కరణల పట్ల పాక్ ప్రభుత్వం ఏమాత్రం నిబద్ధత చూపడం లేదని నివేదిక తీవ్రంగా విమర్శించింది. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణను బలోపేతం చేయడంలో, పాతబడిన ఆర్థిక నిర్మాణాలను మార్చడంలో విఫలమైందని పేర్కొంది. న్యాయవ్యవస్థలో రాజకీయ జోక్యం, అవినీతి పెరిగిపోవడం ఆస్తి హక్కులను దెబ్బతీస్తోందని తెలిపింది. వ్యాపార వాతావరణం మెరుగుపడకపోవడం, ప్రైవేట్ రంగం స్తబ్దుగా ఉండటం, అధిక ద్రవ్యోల్బణం వంటి సమస్యలను కూడా నివేదిక ఎత్తిచూపింది. ఈ నివేదిక కోసం జూన్ 2024 నాటి డేటాను పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, ఈ సూచీలోని కొన్ని అంశాలు క్షేత్రస్థాయి వాస్తవాలకు భిన్నంగా ఉన్నాయని పాకిస్థానీ ఆర్థికవేత్త అలీ సల్మాన్ విశ్లేషించారు. ఉదాహరణకు, 'ప్రభుత్వ వ్యయం', 'పన్నుల భారం' విషయంలో పాకిస్థాన్‌కు సూచీలో అధిక స్కోర్లు లభించాయి. జీడీపీలో ప్రభుత్వ వ్యయం 20 శాతంగా, పన్నుల వసూళ్లు 10 శాతంగా ఉండటమే దీనికి కారణం. కానీ, ప్రభుత్వ వ్యయంలో 70 శాతం వడ్డీ చెల్లింపులు, రక్షణ రంగానికే పోతుండటంతో అధిక స్కోరుకు అర్థం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు.



**కేసముద్రం, ఫిబ్రవరి 10(నంది పత్రిక):**మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్నతో కలిసి మంగళవారం మండలం లోని వివిధ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా ఎరువుల దుకాణాలలోని యూరియా నిలువలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ ఎరువుల డీలర్ యూరియాను యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేపట్టాలని ఆదేశించారు. అలానే ఎప్పటికప్పుడు ఈ-పాస్ మెషిన్ లో అమ్మకపు వివరాలను పొందుపరచాలని కోరారు. యూరియా యాప్ రైతులకు చాలా సౌలభ్యకరంగా ఉందని తెలుపుతూ యూరియా యాప్ ద్వారా 2026 జనవరి 30 నుండి కేసముద్రం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ దుకాణాల ద్వారా ఇప్పటి వరకు 4504 మంది రైతులు యూరియా బ్యాగులు బుక్ చేసుకొని 16707 బ్యాగులు కొనుగోలు చేసారని తెలిపారు.



## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఆర్డిఓ



**కేసముద్రం, ఫిబ్రవరి 10(నంది పత్రిక):**మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీవీరభద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 14 నుండి మార్చి 01 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. మంగళవారం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, సానిటేషన్, త్రాగునీరు, రవాణా సదుపాయం, విద్యుత్ అలంకరణ, వైద్య సదుపాయం, శాంతి భద్రతల రక్షణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మహాశివరాత్రి కార్యక్రమాలు ముగిసే వరకు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాలని, శానిటేషన్ విభాగంలో 8 సెక్టార్లుగా విభజించి షిఫ్ట్ ల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మూడు వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి నిత్యం భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, త్రాగునీరు, విద్యుత్ ఆటంకాలు లేకుండా నిరంతరం అందించాలని, ఎక్సైజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాల శాఖ, ఎండోమెంట్, ఫైర్ తదితర విభాగాలు వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారిని స్వరూప, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ విజయ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు, వైద్యాధికారిని విరాజిత, ఎక్సైజ్ ఎస్సై మౌనిక, ఆర్ ఐ రవి, వివిధ విభాగాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 10:** మహాశివరాత్రి సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి అధికారులు సహకరించాలని రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బండి ఆత్మకూరు తాసిల్దార్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అయిన పద్మావతమ్మకు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. తాసిల్దార్ తో పాటు ఎస్ఐ జగన్మోహన్ ఓంకారం దేవస్థానం చైర్మన్, అల్లె చెన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ కు వినతి పత్రాలు అందజేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు,ఎర్రగుంట్ల, సింగవరం,సంత జూటూరు గ్రామాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు, గ్రామీణ వైద్యులు షరీఫ్, భాస్కర్ జనార్ధన్, భరత్, నర్సింహులు, శ్రీనివాసులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని వైద్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో ఉన్న వారిని పరామర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి



**నంది పత్రిక -ప్యాపిలి** మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి మంగళవారం ప్యాపిలి మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. ప్యాపిలి మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న శివ, పెద్ద సుంకయ్య,బోరెడ్డి క్రిష్ణ రెడ్డి ను ఆయన పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అక్కడి నుండి చంద్రపల్లి మరియు మాధవరం గ్రామాలకు వెళ్లి, అక్కడ పలు కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, పోదొడ్డి కృష్ణమూర్తి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, బొర్రా మల్లిఖార్జున రెడ్డి,కమతం భాస్కర్ రెడ్డి, మస్తాన్ ఖాన్,కొండయ్య, సోమశేఖర్, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, పాండు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయ ప్రదం చేయండి.

### ఆటో వర్కర్స్ యూనియన్ ( సీఐటియు) మండల నాయకులు మద్దిలేటి స్వామి



**బేతంచెర్ల ఫిబ్రవరి 10 ( నంది పత్రిక ).** ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని బేతంచెర్ల మండల ఆటో వర్కర్స్ యూనియన్ ( సీఐటీయు) నాయకుడు మద్దిలేటీ స్వామి మంగళవారం ఆటో కార్మికులతో కలిసి సమ్మె కరపత్రములను పంపిణి చేశారు. ఈ కార్యక్రమలో మనోజ్ రెడ్డి, కులాయి,డి. పుల్లయ్య, శ్రీరాములు, రసూల్, ప్రసాద్ రెడ్డి,కిట్టు, రాజు, ఓ. మద్దిలేటి,భాస్కర్,అబ్దుల్ అనీల్, యాదవ్, సురేష్ యాదవ్, ఆలీ,తిరుమలేష్,పాల్గొన్నారు.

## శ్రీవివేకవర్ధిని విద్యార్థులచే ఓటరు చైతన్య అవగాహన ర్యాలీ.




**కేసముద్రం, ఫిబ్రవరి 10(నంది పత్రిక):**నేడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకొని సరైన నాయకుణ్ని ఎన్నుకోవాలనే ఉద్దేశంతో శ్రీవివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు మంగళవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా సాగింది. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు "ఓటు మన హక్కుమన బాధ్యత", "నిజాయితీగా ఓటు వేయండి", "ప్రలోభాలకు లోనుకాకండి" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు పాత్ర ఎంత కీలకమో వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా మనకు లభించిన ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక గొప్ప ఆయుధంలాంటిదన్నారు. ప్రతి పౌరుడు తన ఓటు విలువను గుర్తించి, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, సమాజ అభివృద్ధికి దోహదపడే సరైన నాయకుణ్ని ఎన్నుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె జయప్రదం చెయ్యాలని బైక్ ర్యాలీ



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 10 . (నంది పత్రిక ):కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని, మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేకుండా బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని కోరుతూ దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గం చేపట్టే ఫిబ్రవరి 12న జాతీయ సమ్మెలో కలిసి ఐక్యంగా పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు కనువిప్పు కలగాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో సిఐటియు, ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి బయలుదేరి ఏఐటీయూసీ కార్యాలయం, సాయిబాబా నగర్ తాలూకా ఆఫీస్, పద్మావతి నగర్,మున్సిపల్ కార్యాలయం,సంజీవనగర్ గేట్, టెక్కె బస్టాండ్,బంగారు అంగళ్ళ వీధి, గాంధీ చౌక్, ఆత్మకూరు బస్టాండ్ నుండి శ్రీనివాస్ సెంటర్ చేరుకోవడం జరిగింది. సిఐటియు సీనియర్ నాయకులు తోట మద్దులు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. లక్ష్మణ్,సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళి, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, రైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, కార్మిక సంఘాల నాయకులు జైలాన్, హుస్సేన్, రానా, లతో పాటు 50మంది కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు 10 లక్షల కోట్లకు పైగా రాయితీలను ఇచ్చి పేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించిందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా కుదింపు చేసి పరిశ్రమల యాజమాన్లకు కార్మికులను నయా బానిసలుగా చేసే విధంగా నాలుగు లేబర్ కోర్స్ ఉన్నాయని వాటి వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని ముఖ్యంగా సమ్మె చేసే హక్కు కోల్పోవడం జరుగుతుందని యాజమాన్లు ఇచ్చింది తీసుకోవాలి అదనంగా పని గంటలు పెంచేలా వేతనాలను యాజమాన్ల కు నచ్చే రీతిలో ఇచ్చే పద్ధతిని అవలంబిస్తుందని యాజమాన్లకు నచ్చకపోతే కార్మికులను ఉద్యోగం నుండి తొలగించవచ్చని కార్మిక శాఖ కూడా ఏమి చేయలేదని వారికి ఎలాంటి అధికారాలు లేకుండా చేసిందని కార్మికులను రోబోలుగా చిత్రికరించే ప్రయత్నం చేస్తుందని, ప్రపంచ దేశాలు సైతం ఎనిమిది గంటల పని విధానాన్ని అనుసరిస్తుంటే మన దేశంలోని కార్మికులు మాత్రం 13 గంటలు పాటు పనిచేయాలని చట్టాన్ని తీసుకురావడం చాలా దుర్మార్గమని ఈ చట్టం ద్వారా కార్మికులు మరింతగా నష్టపోయి జీవచ్ఛవాలుగా మిగిలే అవకాశం ఉందని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేకుండా బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కౌలు రైతులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యావత్ కార్మిక వర్గం అంతా పాల్గొని కేంద్రం మెడలు వంచి కార్మిక వర్గం సత్తా చూపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## మంత్రి చీఎం ఫరూక్ గారి చొరవతో యాళ్లూరు గ్రామంలో మైనారిటీ షాదీఖానా నిర్మాణ పనులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### షాదీఖానా నిర్మాణానికి కృషి చేసినందుకు ఫిరోజ్, ఫయాజ్ కు ఘనంగా సన్మానించిన యాళ్ళూరు గ్రామ మైనారిటీ సోదరులు



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 10 ( నంది పత్రిక ) నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో ముస్లిం మైనారిటీ సోదరుల కోసం షాదీఖానా నిర్మాణ పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో యాళ్లూరు గ్రామంలోనీ మైనారిటీ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ నాయకులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్ గారు మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచార సమయంలో యాళ్లూరు గ్రామంలోని మైనారిటీ సోదరులు తమ గ్రామంలో షాదీఖానా నిర్మించాలని కోరారని, టీడీపీ అధికారంలోకి రాగానే తప్పకుండా షాదీఖానా నిర్మిస్తామని ఆ సమయంలో హామీ ఇచ్చామని తెలిపారు.ఇప్పుడు ఆ హామీని నిజం చేస్తూ మంత్రి ఫరూక్ గారి




కృషి ఫలితంగా షాదీ ఖాన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఆనందకరమని విషయమన్నారు. గతంలో యాళ్లూరు గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అలాగే గోస్పాడు మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.గత పాలకులు గోస్పాడు మండల ప్రజల ఓట్లు దండుకున్నారే తప్ప వారి కోసం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు.చీఎం ఫరూక్ గారి నాయకత్వంలో నంద్యాల నియోజకవర్గంలో మసీదులు, షాదీఖానాలు, ఈద్గాల మరమ్మతులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.అలాగే నంద్యాల పట్టణంలో ఉర్దూ జూనియర్ కాలేజీ నిర్మాణం, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, కుబ్రా షాదీఖానా పునర్నిర్మాణం వంటి అనేక పనులను ఇప్పటికే ప్రారంభించామని, త్వరలోనే వాటిని పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు.నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్‌లో రెండు వరుసల రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందని, అలాగే సంజీవ నగర్ నుంచి ఆత్మకూరు బస్ స్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు.నంద్యాల రూపురేఖలు మారేలా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు చీఎం ఫయాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియర్ ఖలీల్, గోస్పాడు టీడీపీ కన్వీనర్ తులసిశ్వార రెడ్డి, యాళ్లూరు టీడీపీ నాయకులు వెంకట రెడ్డి, మైనారిటీ నాయకులు బషీర్, రఫీ టీడీపీ నాయకులు అజ్మీర్, జైలన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# నల్లమల మీదుగా శివ భక్తుల పాదయాత్ర





పాములపాడు ఫిబ్రవరి 10 (నంది పత్రిక) –: బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నల్లమల మీదుగా భక్తుల అడుగులు శ్రీశైలం వైపు పడుతున్నాయి. ఏటా శివరాత్రికి 20 రోజులు ముం దుగానే భక్తులు పాదయాత్రగా కదిలేవారు. వివిధ ప్రాంతాల నుంచి వాహనాల్లో ఆత్మకూరు సమీపం లో వెంకటాపురం చేరుకుని అక్కడి నుంచి పాదయాత్ర ప్రారంభించేవారు. కొందరు సుదూర ప్రాంతాల ఉంచే పాదయాత్రగానే శ్రీశైలం చేరుకునే వారు. అయితే ఈ ఏడాది నల్లమలలో పులుల గజన కారణంగా భక్తుల పాదయాత్రకు అనుమతి నిరాకరించారు. ఈనెల 8వ తేదీ నుంచి మాత్రమే 15 వరకు మాత్రమే అనుమతి ఇస్తామని ఆటవీ ఆధికారులు ప్రకటించారు. అయితే పులుల గణన యుద్ధప్రాతికన పూర్తి చేసి రెండు రోజుల ముందుగానే శుక్రవారం నుంచి భక్తుల పాదయాత్రకు ఫారెస్టు అధికారులు అనుమ తులిచ్చారు. దీంతో పాదయాత్ర భక్తులు వెంకటా పురం నుంచి బయలుదేరాడు. నాగలూటి, పెచ్చె రువు, దామర్లకుంట, సీతమ్మభావి, కత్తులకొండ భీమునికొలను మీదుగా కైలాస ద్వారం చేరుకుని అక్కడి నుంచి హఠకేశ్వరం మీదుగా సాక్షి గణపతి చేరి మొక్కులు చెల్లించి అనంతరం శ్రీశైల మల్లన్న ను దర్శించుకుంటారు. తొలిరోజు దాదాపు 1000 మందికి పైగా భక్తులు శ్రీశైలం వైపు పాదయాత్రగా కదిలారు. ఈనెల 15వ తేదీన శివరాత్రి పర్వదినం సందర్భంగా ఇల కైలాసమైన శ్రీశైల క్షేత్రానికి భక్తులు తరలిరానున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా నల్లమల అడవి మార్గంలో కాలినడకన వచ్చే భక్తులతో కొండలన్నీ శివనామస్మరణతో ప్రతిధ్వనిస్తున్నాయి. కఠినమైన మార్గమైనా, భానుడి ప్రతాపాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు తమ ఆరాధ్య దైవ దర్శనానికి అడుగులు వేస్తున్నారు.

**అడవి మార్గంలో ఆధ్యాత్మిక శోభ :** వెంకటాపురం, నాగలూటి మీదుగా వచ్చే అటవీ మార్గంలో భక్తుల సందడి నెలకొంది. కాలినడకన వచ్చే భక్తులకు మార్గమధ్యంలో ప్రకృతి రమణీయతతో పాటు ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతోంది. చిన్నా, పెద్ద అని తేడా లేకుండా అందరూ "ఓం నమః శివాయ" అంటూ ముందుకు సాగుతున్నారు.

**సేవా శిబిరా లు భక్తులకు ఆసరా :** పాదయాత్ర చేసే భక్తుల కోసం స్వచ్ఛంద సంస్థలు, దాతలు పెద్ద ఎత్తున సేవా శిబిరాలను ఏర్పాటు చేశారు. నడక దారి పొడవునా మంచినీరు, మజ్జిగ, ఆహారం మరియు వైద్య సదుపాయాలను అందిస్తూ భక్తుల అలసటను తీరుస్తున్నారు. శివసేవలో తరిస్తున్న ఈ సంస్థల సేవలు ప్రశంసనీయం.

**కఠినమైన కొండ మార్గంలో భక్తి పయనం :** కైలాస ద్వారం, భీముని కొలను వంటి ఎత్తైన కొండ ప్రాంతాలను దాటుకుంటూ వెళ్లే క్రమంలో భక్తులు పడే శ్రమ వర్ణనాతీతం. రాళ్లు, రప్పలు ఉన్నప్పటికీ మల్లికార్జునుడిని దర్శించుకోవాలనే తపన

**పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు :**

అటవీ ప్రాంతంలో క్రూర మృగాల భయం లేకుండా అటవీ శాఖ మరియు పోలీసులు సంయుక్తంగా గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. మార్గమధ్యంలో భక్తుల భద్రత కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# నంద్యాల అభివృద్ధికి రూ 102 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కౌన్సిల్.



**రాష్ట్ర మంత్రి ఎన్. ఎం.డి.ఫరూక్ చొరవతో ప్రత్యేక గ్రాంట్ కింద 100 కోట్లతో అభివృద్ధి.**

**126 ఏళ్ల మున్సిపల్ చరిత్రలో 102 కోట్ల బడ్జెట్ పై ప్రశంసల జల్లులు.**

**టౌన్ ప్లానింగ్,రెవెన్యూ అధికారుల కృషి ప్రశంసనీయం.**

**ప్రజలు,వ్యాపారులు పన్నులు చెల్లించి ,అభివృద్ధికి సహకరించండి.**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 10 ( నంది పత్రిక ) నంద్యాల మున్సిపల్ 126 చరిత్రలో రూ 102 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడంతో ప్రశంశల జల్లులు కురిపించారు.రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ చొరవతో రానున్న కాలంలో మరో 100 కోట్లతో నంద్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు రానున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు.నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ లో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా ఆధ్వర్యంలో 2026-27 బడ్జెట్ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ లో 2024-25,2025-26,2026-27 కు సంబం ధించిన అంచనాలు ఆదాయ వనరులు,రెవెన్యూ రాబడులు, మూల ధనం రాబడులు ఖర్చులు,మిగులుపై కౌన్సిల్ సభ్యులకు,ప్రజలకు వివరంగా బడ్జెట్ సారాంశాన్ని వివరించారు.బడ్జెట్ లో రూ 102 కోట్లు ప్రవేశపెట్టడంతో హర్షధ్వానాల మధ్య ప్రశంశల జల్లులు కురిపించారు.టీడీపీ,వైసిపి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షా వలి,కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్,కో అప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం,సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ నంద్యాల మున్సిపల్ చరిత్రలో 102 కోట్ల బడ్జెట్ రూపొందించడం తో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు.ప్రధానంగా రోడ్లు,కాల్వలు,శానిటేషన్కు అధికంగా నిధులు ఖర్చు పెట్టడానికి తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం అన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు,అధికారుల సహాయ సహకారాలతో 102 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం సాధ్యం అయిందన్నారు.బడ్జెట్ నిధులతో అభివృద్ధిలో నంద్యాల ను మొదటి స్థానానికి తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని అన్నారు.గతంలో మున్సిపల్ కౌన్సిల్ లో అభివృద్ధికి 72 కోట్లు ప్రవేశ పెట్టామన్నారు.అధికారులు,కౌన్సిల్ సభ్యుల కృషితోనే ఇంత పెద్ద బడ్జెట్ రూపొందించామన్నారు.నంద్యాల అభివృద్ధికి రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ ప్రత్యేక దృష్టి పెట్టడంతో రానున్న కాలంలో 100 కోట్ల ప్రత్యేక నిధులు వస్తున్నాయని పేర్కొన్నారు.ప్రధానంగా మున్సిపల్ ఆదాయానికి మూల స్తంభాలైనా రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ అధికారుల కృషితోనే సాధించామని ప్రశంసించారు.రెవెన్యూ ఆదాయం 64 కోట్లు,మూలధనం 38 కోట్లు వసూలు చేయడంతోనే బడ్జెట్ సాధించామని అన్నారు. రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ అధికారుల




కృషి నంద్యాల అభివృద్ధికి పాటు బడుతుందన్నారు.భవిషత్తులో 42 వార్డుల్లో ఉన్న రెవెన్యూ సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేసేవిదంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.మార్చిలో పన్నుల వసూళ్లు అనంతరం నంద్యాల మున్సిపాలిటీకి వచ్చే ఆదాయంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.నంద్యాల అభివృద్ధి చెందాలంటే ఇంటి పన్నులు,కొళాయి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,టైటిల్ ట్రాన్ఫర్,మ్యుటేషన్ ,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు,మున్సిపల్ దుకాణాల బాడుగలు ప్రజలు,వ్యాపారులు సకాలంలో చెల్లిస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం బి.పి.ఎస్.,ఎల్ అర్ ఎస్ పథకాలను ప్రజలు ఉపయోగించుకుంటే మున్సిపల్ ఆదాయం మరింత పెరుగుతుందని అన్నారు.ఇంటి యజమానులు,దుకాణాల యజమానులు సమస్యలు లేకుండా ప్రభుత్వం అందిస్తున్న వేషాలు బాటు ను సద్వినియోగం చేసుకొని నంద్యాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.భవిష్యత్తులో నంద్యాల అభివృద్ధిలో మొదటి స్థానం వచ్చే విధంగా అందరము కృషిచెద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఛలో విజయవాడకు పిలుపు

## రణభేరి 2.0 పోస్టర్ల ఆవిష్కరణ..

వెలుగోడు, ఫిబ్రవరి 10 (నంది పత్రిక): ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని నినాదంతో కూడిన అవగాహన పోస్టర్లను వెలుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలిక్ ఖాన్ యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగస్వామి నాయక్ మాట్లాడుతూ.ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడటమే లక్ష్యంగా రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.అదేవిధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 17న ఛలో విజయవాడ రణభేరి 2.0 ఫిబ్రవరి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలిరావాలని. పిలుపునిచ్చారు ప్రధాన డిమాండ్లు ఇవేనని పేర్కొన్నారు:12వ పీఆర్సీ కమీషన్ ఛైర్మన్‌ను వెంటనే నియమించాలి 29% ఐఆర్‌ను తక్షణమే ప్రకటించాలి పెండింగ్ డీఏలను విడుదల చేయాలి ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల చెల్లింపులకు రూట్ మ్యాప్ ప్రకటించాలి హెల్త్ కార్డు, మెడికల్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలిసీపీఎస్ రద్దు చేసి మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలి అలాగే ఎస్ ఎస్ సి100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారాలు, పండుగ రోజుల్లో వేడుకలు నిర్వహించడం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎన్. కోటయ్య, జె. ఎం.డి. రఫీ , సీనియర్ నాయకులు వి. రామకృష్ణ, బి. సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, ఫకీర్ అహ్మద్, శ్రీనివాసాచారి తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.



# ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని రాయలసీమ ఎకానమీ పవర్ హాబ్ అభివృద్ధి చేస్తాం..!

**ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జేసీ నిధి మీనాజ్ ఏఎస్పీ విభూకృష్ణ హాజరు**

**ప్రొద్దుటూరు డ్రైనేజీ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపుతాం**



ప్రొద్దుటూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 : నంది పత్రిక వాణిజ్య పరంగా అత్యంత ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని రాయలసీమలో ఒక ప్రత్యేక ఎకానమీ పవర్ హబ్ అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు మున్సిపల్ సమావేశ మందిరంలో.. ఏర్పాటు చేసిన ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వాణిజ్యపరంగా పేరున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో ఎప్పటినుండో అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో పునరుద్ధరించి, అధునాతన, సాంకేతిక పద్దతితో భూగర్భ డ్రెయినేజీని చేపడుతామన్నారు. అందుకోసం పట్టణములోని అన్ని ప్రధాన డ్రైనేజీ కాలువలు ఆనుకుని ఉన్న నివాసాలు, ఆక్రమ కట్టడాలను తొలగించి, కాలువలను విస్తరించేందుకు ప్రణాళికలు చేపట్టాలన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధి నుండి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించి ఉన్న మదూరు కాలువ సమస్యను కూడా శాస్వితంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రత్యేకమైన పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరమైతే అదనంగా పారిశుద్ధ్య కార్మికులను కూడా నియమించుకొనే చర్యలను చేపట్టాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి.. ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉందన్న పారిశుధ్య సమస్యకు సంపూర్తిగా పరిష్కారం చూపాలన్నారు. స్వచ్ఛఆంధ్రప్రదేశ్ లక్ష్యం సాధనలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వంద శాతం స్వచ్ఛతను సాధించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పనులు మొదలు పెట్టి పురోగతిలో ఉన్న వాటిని మార్చి 15 లోపు పూర్తి చేయాలన్నారు. ఇంకా మొదలు పెట్టాల్సిన పనులను కూడా.. నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయగలిగితేనే మొదలు పెట్టాలన్నారు. త్వరితగతిన చేయగలిగిన గోకులం షెడ్స్, సిసి రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూ ఎం రోడ్లు, కాంపౌండ్ వాల్ మొదలైన పనులను ఎంపిక చేసుకుని 100% పూర్తి చేసేలా మొదలు పెట్టాలన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పుష్కలమైన సాగునీటి సదుపాయాలు ఉండడంతో వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణం అధికంగానే సాగుతొందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఉద్యాన పంటలతో పాటు పశుసంపదను, పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం డిఆర్డీఏ, మెప్మా, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఏపీసీఎన్ఎఫ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రసాయనాలు లేని, ఆరోగ్యకరమైన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రత్యేకంగా ప్రేరేపిస్తోందన్నారు. ఆ దిశగా జిల్లాలో 38 వేల ఎకరాలలో సహజ పద్ధతిలో వ్యవసాయం ద్వారా 48 వేల మంది రైతులు ముఖ్యంగా మహిళలు.. ఆరోగ్యకరమైన పంటలను పండిస్తున్నారన్నారు. సుస్థిర మార్కెటింగ్ అభివృద్ధికో ఫ్రీ ట్రస్ట్ మార్కెటింగ్ విధానం ద్వారా.. స్వేచ్ఛా పారదర్శక విక్రయాలు చేపట్టడం జరుగుతుంది. అత్యధిక మార్కెటింగ్ నిర్వహణ సౌలభ్యం ఉన్న ప్రొద్దుటూరులో ఫ్రీ ట్రస్ట్ మార్కెట్ ను త్వరలో నిర్వహణలోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలను విస్తారంగా పండించి రైతులకు సుస్థిర ఆదాయ వనరులనుంసమకూర్చే లక్ష్యంతో.. ఉద్యాన శాఖ, డ్వామా, మైక్రోఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో సంప్రదాయ వ్యవసాయ పంటలు కాకుండా భవిష్యత్తులో దీర్ఘకాలిక ఆదాయాన్ని ఇచ్చే ఉద్యాన పంటలను పండించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉద్యాన పంటలు సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం ూమేర సబ్సిడీ పథకాలను అమలులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఇలాంటి అవకాశాలతో రైతులు అపదాయకంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రొద్దుటూరు పట్టణంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ద్వారా చుట్టు పక్కల ప్రాంతాల గ్రామాలకు వైద్యసేవలు అందుతున్నాయి. వైద్య విధాన పరిషత్ పరిధిలో అధునాతన భవన నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని.. ప్రతిరోజు వందలాది మంది ఓపిలు నమోదు కావడంతో పాటు, దీర్ఘ కాలిక వ్యాధులకు చికిత్సలు, ఐపి బ్లాకులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రత్యేకించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతో పాటు, సుఖ ప్రసవాలను చేయడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లాలోని అన్ని ఆరోగ్యకేంద్రాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడం జరుగుతోందని, స్క్రబ్ టైఫాస్ పట్ల అవగాహన పెంచడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో రోడ్ల విస్తరణకు ప్రణాళికల రూపొందించాలన్నారు. ముందుగా ఎన్క్రోచ్మెంట్ కు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఒక్క నెలలోపు పూర్తి చేయలన్నారు. ఎన్ క్రోచ్మెంట్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ నివాస సదుపాయాలను హౌసింగ్ పథకం ద్వారా, లేదా ఖాళీగా ఉన్న ప్రభుత్వ హౌసింగ్ సముదాయాల్లో కల్పించే ఈ అవసరమైతే.. భూసేకరణ చేపట్టి వారికి పునరావాసం కల్పించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా ప్రొద్దుటూరులో అభివృద్ధి తోపాటు ఆదాయాన్ని కూడా పెంచే మార్గాలను పెంచాలన్నారు. పట్టణ పరిధిలోని అన్ని నివాస ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ప్రతి కట్టడానికి బిల్డింగ్ పర్మిషన్ తీసుకునేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ ప్రక్రియను ప్రజలకు మరింత సులభతరం చేస్తూ... ప్రజలను మధ్యవర్తుల వద్దకు వెళ్లకుండా మున్సిపల్ అధికారులే ప్రత్యేక మేళా ద్వారా.. ప్రతి ఒక్కరూ టౌన్ ప్లానింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పట్టణములోని అన్ని ప్రధాన కూడళ్లు, రహదారుల్లో సిసి కెమెరాల నిఘాను పటిష్టం చేయాలన్నారు. దక్షిణ భారత దేశంలోనే బులియన్ మార్కెట్ కు ప్రాముఖ్యత ఉన్న ప్రొద్దుటూరు పట్టణం రాష్ట్రానికి ప్రధాన మార్కెటింగ్ ఆదాయ వనరుగా కొనసాగుతోందన్నారు. అంతటి వాణిజ్య ప్రాముఖ్యం ఉన్న ప్రొద్దుటూరులో లా అండ్ ఆర్డర్ సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు సూచించారు. ప్రధానంగా ప్రొద్దుటూరు పట్టణంలో గ్యాంబ్లింగ్, బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలను, గంజాయి అమ్మకాలను సమూలంగా తుడిచి పెట్టేందుకు పోలీస్, రెవెన్యూ యంత్రాంగం పారదర్శకంగా, నిక్కచ్చిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రయివేటు, ప్రభుత్వ ప్రాపర్టీకి సంబంధించిన పెండింగ్ లోఉన్న పన్నుల వసూళ్లపై ఆదేశాలు ఇవ్వడం జరిగింది. బులియన్ మార్కెట్ లో పెరిన్నికగన్న ప్రొద్దుటూరు పట్టణంలో బంగారు నగల తయారీ పరిశ్రమ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్దం అవుతాయన్నారు.ప్రొద్దుటూరులో హౌసింగ్ పథకం క్రింద గతంలో పేదలకు మంజూరైన ప్రభుత్వ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయంటూ వస్తున్న అభియోగాలు, విమర్శల పట్ల జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. పూర్తిస్థాయిలో విచారణ చేపడుతామన్నారు. హౌసింగ్, ప్రయివేటు ఏజెన్సీల ఆధ్వర్యంలో వచ్చిన పలు అభ్యంతరాలపై విచారణ చేపట్టడం జరుగుతోందన్నారు. ఐడిఎంఎస్ పద్ధతి ద్వారా చేపట్టిన పట్టణ ప్రణాలికను రూపొందించడం జరుగుతుందన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు ఎక్కడ పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులు, భవన నిర్మాణాలకు సంబంధించి.. ఎక్కడైనా ఫారెస్ట్ క్లియరెన్స్, ఫారెస్ట్ ల్యాండ్ లో చేపట్టిన సామాజిక కట్టడాలు, వాటిపై వస్తున్న అభ్యంతరాలు, ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు.స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. విలువలతో కూడిన నాయకత్వం, పారదర్శకత తో కూడిన విధి నిర్వహణ అధికారులను కానీ, నాయకులను కానీ అత్యున్నత స్థాయికి తీసుకువెళుతాయని తెలిపారు. అనంతరం డ్వామా, డిఆర్డీఏ, మెడికల్, ఐసిడిఎస్, విద్యాశాఖ, వ్యవసాయ మార్కెటింగ్, విద్యుత్ శాఖ, పరిశుధ్యం, రవాణా, ట్రాఫిక్, పరిశ్రమలు, వాణిజ్యం తదితర అంశాలపై... సంబందిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు సమీక్షించి పలు సలహాలు, సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, స్థానిక నాయకులు, పట్టణాధ్యక్షులు, అడ్వకేట్ సుధాకర్ రెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, అన్నిశాఖల జిల్లాస్థాయి, డివిజనల్, నియోజకవర్గ స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్..

**ఎంపీ బస్తిపాటి నాగరాజు**



కర్నూలు నంది పత్రిక.... వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా బడ్జెట్ పై ధన్యవాద తీర్మానంలో ఆయన మాట్లాడారు... 2026-27 ఆర్థిక సంవత్సరానికి ముందు చూపుతో మరియు ఆర్థిక క్రమశిక్షణ తో కూడిన కేంద్ర బడ్జెట్ ను సమర్పించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాల సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.. ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ప్రధాన మంత్రి దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తుందని ప్రశంసించారు..బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదని, బడ్జెట్ లో మేకిన్ ఇండియా కు పెద్ద పీఠ వేశారన్నారు.. ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల సామరత్యాన్ని పెంపోందించడం, సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడం అనే అంశాలతో బడ్జెట్ రూపబడిందన్నారు..బడ్జెట్ లో ప్రధానంగా మౌలిక వసతులు మరియు ఆధారిత వృద్ధికి ప్రభుత్వం యొక్క కట్టుబాటు ను చూపించిందన్నారు..రాష్ట్రానికి సంబంధించిన పోలవరం, అమరావతి నిర్మాణాలకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు..ఇక బడ్జెట్ లో రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ కు అధికంగా నిధులు కేటాయించిన నేపథ్యంలో కర్నూలు టూ బళ్ళారి జాతీయి రహదారి ని నిర్మించాలని కోరారు...అలాగే పూర్వోదయ పథకం కింద ఓర్వకల్లు ఇండస్ట్రీరియల్ హబ్ లో ఇంటిగ్రేటెడ్ స్టీల్ హబ్ ను ఏర్పాటు చేయడంతో పాటు, మంత్రాలయం కి రైల్వే లైన్ వేయాలని ఎంపీ కోరారు...

## పదవ తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి ఎంపీడీవో నూర్జహాన్



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 10 నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో నూర్జహాన్ తనిఖీ చేశారు .మంగళవారం నాడు ఆమె బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉన్నందున పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ను పరిశీలించామన్నారు . 10వ తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులను సూచించారు. విద్యార్థులకు అవసరమైన బోధన, మార్గనిర్దేశం అందించాలని ఆమె తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోకుల షెడ్స్ తో రైతులకు ఎంతో ప్రయోజనం : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**విపనగండ్ల గ్రామం లో 4 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు మినీ గోకులం షెడ్స్ ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**



నందికొట్కూరు ఫిబ్రవరి 10( నంది పత్రిక) నందికొట్కూరు నియోజవర్గం మిడుతూరు మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామంలో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నాలుగు లక్షలతో నిర్మించిన రెండు నూతన గోకులం షెడ్ల ను మంగళవారం అధికారులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ముందుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను ఎమ్మెల్యే గిత్త జయసూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాడిపశుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్స్, పశుగ్రాసాన్ని కూడా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నందికొట్కూరు మండలం కన్వీనర్ మంద్రా సురేందర్ నాథ్ రెడ్డి, మిడుతూరు మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, గ్రామ నాయకులు మనోహర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 12,న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నేతలు పిలుపు.

**సమ్మె గోడ పత్రికలను విడుదల చేసిన నాయకులు వై నరసింహులు, పిక్కిలి వెంకటేశ్వర్లు.**

నందికొట్కూరు ఫిబ్రవరి 10( నంది పత్రిక ) కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం 30,000 చెల్లించాలని, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, మున్సిపల్ వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పలు రంగాల్లో పనిచేసే కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలకు కృషి చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై నర్సింహులు, అఖిల భారత కిసాన్ రాష్ట్ర నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయం నందు కార్మికుల సంక్షేమానికి విరుద్ధమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 12వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన ఐఎఫ్టియు ఏఐసీసీ టి యు ఆధ్వర్యంలో నాయకులు సమ్మె గోడపత్రికలను విడుదల చేశారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పి మస్జిద్ మియా, నాయకులు వెంకటరమణ ,కురుమన్నా, శ్యామ్ హనుమంతు,ఎ ఐసిసిటుయు నాయకులు లింగాల శ్రీనివాసులు, ప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు ఎస్ బిబి, సురభి కార్యకర్తలు పాల్గొన్నారు.




## శ్రీశైలం పాదయాత్ర భక్తులకు అన్నదానం..

**పుణ్య కార్యక్రమం. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి**



నందికొట్కూరు ఫిబ్రవరి 10 ( నంది పత్రిక )మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు పాదయాత్రగా వెళ్తున్న శివ స్వాములకు మంగళవారం పట్టణంలోని ఆత్మకూరు రోడ్డు జమ్మి చెట్టు దగ్గర నిర్వహించిన అన్నదాన కార్యక్రమం పాండు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సేవా కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి స్వయంగా భక్తులకు అన్నదానం చేసి, వారి సేవలో పాలుపంచుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి కాలినడకన తరలివచ్చే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని కొనియాడారు.భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాండు స్వామిని మరియు వారి బృందాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాండు స్వామి బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై తల పెట్టి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

హైదరాబాద్‌లో ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్‌కు చెందిన తరుణ్ (30) ఖైరతాబాద్‌లో రైలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. 2017లో ప్రసన్నతో అతడికి వివాహం కాగా, మూడేళ్ల కుమార్తె ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తూ హైదరాబాద్‌లో అత్తవారింటికి సమీపంలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు.

## పుణ్యక్షేత్రం దిగువ అహోబిలం పుష్కరిణిలో స్వచ్ఛత పరిశుభ్రత:

**సి ఎ ఓ వి ఎల్ ఎన్ రామానుజన్**

**ముమ్మరంగా పూడికతీత పనులు లిసీ ఏ ఓ వి ఎల్ ఎన్ రామానుజన్**



ఆళ్లగడ్డ, ప్రతినిధి ఫిబ్రవరి 10 నంది పత్రిక : ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలశీ లోని పుష్కరిణిలో మంగళవారం పూడికతీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా అహోబిలం మఠం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి ఎల్ ఎన్ రామానుజన్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గత నెల దిగువ అహోబిలం లో 200 మంది చేత పుష్కరిణి నీటిని తొలగించడం జరిగిందన్నారు. కానీ ఈ కోనేరులో అడుగట్టిన మట్టిని, పూడుకను దేవస్థానంలో పనిచేయుచున్న 80 మంది సిబ్బందిచే స్వచ్ఛ అహోబిలం లో భాగంగా మన్నును తొలగించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. బ్రహ్మోత్సవంలో జరిగే చక్రస్నానం మరియు తెప్పోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కోనేరును శుభ్రపరచడమైనదనీ ప్రతి భక్తుడు ఈ కోనేట్లో దిగి ప్రోక్షణ( కాళ్లు చేతులు శుభ్రం ) చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఏలూరు జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో మొదటి స్థానంలో నిలిచేలా సమిష్టిగా కృషిచేద్దాము.



**రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వివిధ శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి.**
**ఏలూరు దగ్గరలో కోకో సీటీ ఏర్పాటుకు తొలి అడుగులు వెయ్యాలి.**
**పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లు సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
**ప్రగతి లోటుగా ఉన్న శాఖల అధికార్లు పనితీరు మార్చుకోవాలి, లేకపోతే జిల్లాను వదిలివెళ్ళాలి.**
**జిల్లా వివిధ శాఖలు అధికారులు సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం ...**

ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10: నంది పత్రిక జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై వివిధ శాఖలు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ట్రైనీ ఐపి యస్ జయాశర్మ, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు పాల్గొన్నారు. శాఖలు వారీగా ప్రగతిని సుదీర్ఘంగా సమీక్షించారు. ఇప్పటివరకు నిధులు ఎన్ని ఖర్చు చేశారు, ఇంకా మిగిలిఉన్న నిధులు ఖర్చు చెయ్యుటకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి అందుకు అనుగుణంగా పనులు ఫిబ్రవరి నెల చివరి నాటికి పూర్తి చెయ్యుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చెయ్యుటకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందింది పగడ్బంధీగా అమలు చెయ్యాలని సూచించారు. ఏలూరు జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో మొదటి స్థానంలో నిలిచేలా సమిష్టిగా కృషిచేద్దామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వివిధ శాఖలు అధికారులు సమన్వయంతో లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఏలూరు దగ్గరలో కోకో సీటీ ఏర్పాటుకు తొలి అడుగులు వెయ్యాలని, ఇందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి భూసేకరణకు, తదితర అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లు సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్లో ఉన్న శాఖలు అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రగతి లోటుగా ఉన్న శాఖల అధికార్లు పనితీరు మార్చు కోవాలి, లేకపోతే జిల్లానుండి వేరే జిల్లాలకు వెళ్ళాలని స్పష్టం చేశారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలు చెయ్యాలని సూచించారు. కార్యాలయంలో టపాలు నుండి ఇ-ఫైలింగుకు ప్రతి శాఖ రావాలని, ప్రతిరోజు కనీసం పది ఫైల్స్ ను వెరిఫై చేసి స్కాన్ చేసి అప్లోడ్ చెయ్యాలని అధికారులకు ఆదేశించామన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విభాగాలు మధ్య సమన్వయం పెంచుతూ, నిర్ణీత గడువుల్లో లక్ష్యాలను సాధించాలని పనుల్లో నాణ్యతతో పాటు పారదర్శకత పాటించాలని ఆదేశించామని తెలిపారు. ముఖ్యంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులుపై తక్షణ స్పందన ఉండాలని పేర్కొన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే వేరే జిల్లాకు వెళ్ళాలని, లేదంటే పంపించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ 8వ స్థానంలో ఉందని, 5వ స్థానంలోకి వచ్చేలా కృషిచేసి, బెల్ట్ షాపులు లేకుండా, యంఆర్పీ రేట్లకే అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. వేసవిలో ఎక్కడ మంచినీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆదేశించామన్నారు. భూగర్భ జలాలు పెంచేలా సంబంధిత శాఖల అధికారులు రెండు రోజుల్లో సమావేశాలు నిర్వహించాలని ఆ సమావేశానికి హాజరు అవుతానని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపర్డెంట్లు పాల్గొన్నారు.



## మన మిత్ర వాట్సాప్ ప్లాట్‌ఫారంతో రైతులకు వేగవంతమైన, పేపర్‌లెస్ సేవలు

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10: నంది పత్రిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు వేగవంతమైన, పారదర్శకమైన మరియు పేపర్‌లెస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన "మన మిత్ర" వాట్సాప్ ఆధారిత గవర్నెన్స్ ప్లాట్‌ఫారంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఏపీఎంఐపీ)ను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సులభమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో "హాయ్" పంపి, ఉద్యానవన శాఖ (ఏపీఎంఐపీ)ను ఎంపిక చేసుకొని సబ్సిడీ కోసం నమోదు, దరఖాస్తు స్థితి తెలుసుకోవడం, గ్రీవెన్స్ నమోదు మరియు నాన్-సబ్సిడీ చెల్లింపులు వంటి కీలక సేవలను ఇంటి నుంచే పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. హార్టికల్చర్ శాఖలో రైతులకు అందుతున్న సేవలు మరింత సులభతరంగా మారాయని, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ సిస్టమ్‌లు, సోలార్ పంపులు వంటి ఇరిగేషన్ పరికరాలను ఆన్లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యంతో పాటు నగదు చెల్లింపులు కూడా సురక్షితంగా ఇంటి నుంచే చేయగల అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ డిజిటల్ సేవల వల్ల రైతుల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. మన మిత్ర ప్లాట్‌ఫారం వినియోగం రైతుల్లో మరింత విస్తరించేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న దూరదృష్టి నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తూ మంచి ఫలితాలు ఇస్తున్నాయని స్పష్టం చేశారు.

## ఈ పంట, ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ ద్వారా కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి.

**జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 నంది పత్రిక ఆకివీడు మండలం చినకాపవరం గ్రామంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఫార్మర్స్ రిజిస్ట్రేషన్, ఈ పంట, డ్రోన్స్ పనితీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతు సేవా కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతూ యాప్ ద్వారా డ్రోన్ బుకింగ్, డ్రోన్స్ పనితీరు ఏవిధంగా ఉన్నది రైతులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మర్స్ రిజిస్ట్రేషన్, ఈ పంట నమోదు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను జాయింట్ కలెక్టర్ రైతులకు వివరించారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, ఇకెవైసి ప్రగతిపై అధికారులను వివరాలు అడిగి అని తెలుసుకున్నారు. ఈ సందర్భంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ ఫరూక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర్రావు, సహాయ సంచాలకులు ప్రతాప్ జీవన్, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని తదితరులు ఉన్నారు.



# జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి..



**రానున్న ఉగాది నాటికి పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలి...**
**ఇప్పటికే నిర్మాణం పూర్తయిన వాటిలో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయించాలి..**
**మున్సిపల్ కమిషనర్లు పబ్లిక్ టాయిలెట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన వివిధ ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి.**

భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 10, నంది పత్రిక

జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో ఆయా పట్టణాల్లో చేపట్టిన టిడ్కో గృహాల నిర్మాణం, డంపింగ్ యార్డులు, పబ్లిక్ టాయిలెట్లు, బరియల్ గ్రౌండ్స్, పార్క్స్, రోడ్లు, డ్రైన్లు, తదితర ఇంజనీరింగ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టిడ్కో గృహ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, రానున్న ఉగాది నాటికి భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ టిడ్కో.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ .. అందరికీ గృహాలు పథకం కింద భీమవరం పట్టణంలో 8,352 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 1,984 గృహాలను అందజేయడం జరిగిందని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి మరో 920 గృహాలను సిద్ధం చేసి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 5,376 గృహాలు మంజూరు కాగా 4,256 గృహాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని, మిగిలిన 1,120 గృహాల పనులను పూర్తిచేసి ఉగాది నాటికి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది అన్నారు. అలాగే పాలకొల్లు మున్సిపాలిటీ పరిధిలో 6,144 ఇళ్లను మంజూరు చేయగా ఇప్పటివరకు 2,592 ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని, మిగిలిన 3,552 ఇళ్లలో 960 గృహాలకు సంబంధించి చిన్న చిన్న పనులను పూర్తిచేసి రానున్న రెండు వారాల్లో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే తణుకు మున్సిపాలిటీ పరిధిలో 912 గృహాలను మంజూరు చేయగా, ఒక్క గృహం కూడా పూర్తి కాలేదని, 144 గృహాలకు స్లాబులు పూర్తి చేయడం జరిగిందని, 768 గృహాలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు దశలో ఉన్నాయని తెలిపారు. రూ.1,469.52 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 21,424 గృహ నిర్మాణాలకు రూ.1,239.92 కోట్లను ఇప్పటివరకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు రూ.153.32 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా మొత్తం 8,992 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, దశలవారీగా నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణ ఏజెన్సీ తో టిడ్కో, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకొని నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా కోసం అమృత్ పథకం కింద జిల్లాకు రూ.770 కోట్లు మంజూరు చేయటం జరిగిందని, వీటిలో రూ.430 కోట్లను విజ్జేశ్వరం నుండి పైపులైను నిర్మాణానికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. దీనికి అనుబంధంగా నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంకులు, వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్స్ నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. జిల్లాలో ప్రాజెక్టు అమలుకు ఎన్.సి.సి ని ఏజెన్సీగా ఎంపిక చేయడం జరిగింది. జిల్లాలోని మున్సిపాలిటీలలో డంపింగ్ యార్డ్ ల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భీమవరం గునుపూడి బర్రెల గ్రౌండ్ పనులపై ఆరా తీశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్ నందు డ్రైన్ కు ఇరుపక్కల ఉన్న ఖాళీ స్థలాలను సుందరీకరణ, పాత్ వే, సిట్టింగ్ బెంచెస్ ఏర్పాట్లకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అంబేద్కర్ సర్కిల్ ఆర్ యు బి పక్కన ఉన్న కాళీ స్థలాన్ని గేమ్ జోన్ గా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు పురోగతిపై ఆరా తీశారు. తణుకు మినహా మిగతా మున్సిపాలిటీలలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మొత్తం ఎన్ని టాయిలెట్లు ఉన్నాయి, అవి ఏ ఏ పరిస్థితుల్లో ఉన్నాయి, రన్నింగ్ వాటర్ ఉన్నదా, ఏవైనా పాడైపోయినవి కూల్చి కొత్తవి వాటి స్థానంలో కట్టాల్సినవి ఉన్నవా, ఇంకెక్కడైనా కొత్తగా నిర్మాణాలు చేపట్టాలా పూర్తి అంచనాలతో ప్రతిపాదనలను సమర్పించాలన్నారు. పట్టణ సుందరీకరణ, రోడ్లు, డ్రైన్ లు నిర్మాణాలకి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. భీమవరంలో ఉన్న హోమ్ లెస్ పీపుల్స్ షెల్టర్ స్థితిగతులపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేయించి నివేదికను ఇవ్వాలన్నారు.

ఈ సమావేశంలో టిడ్కో ఈఈ టి.వి నారాయణరావు, జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయ్, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఈఈ వై.వెంకటరమణ, తణుకు డిఈ ఈశ్వర్ రెడ్డి, పాలకొల్లు ఎఇ సాయి శివరాం, ఆకివీడు ఏఇ, నరసాపురం డిఈ జి వరప్రసాద్ పాల్గొనగా, వర్చువల్ గా భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, ఆకివీడు, పాలకొల్లు, నరసాపురం మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు



## రేషన్ షాపును ఆకస్మిక తనిఖీ చేసిన : జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10 నంది పత్రిక ఆకివీడు మండలం ఆకివీడులో మంగళవారం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి 0534024 నెంబర్ గల రేషన్ షాపును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాప్ నందు ఉన్న నిత్యావసర సరుకుల భౌతిక నిల్వలను, ఆన్లైన్ నిల్వలతో సరిపోయినవి లేనివి పరిశీలించారు. ఎటువంటి తేడాలు లేనట్టుగా గుర్తించడం జరిగింది. రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా 65 సంవత్సరాల పైబడిన కార్డుదారులకు డీలర్ వారి ఇంటివద్దకే నిత్యావసర సరుకులు తీసుకెళ్లి ఇస్తున్నారా లేదా అని విచారణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రేషన్ కార్డుదారులను రేషన్ పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చౌక ధరల దుకాణం ద్వారా సరుకులు సకాలంలో అందుతున్నాయని ఎటువంటి ఇబ్బందులు లేవని జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంలో డీఎస్ఓ ఎన్.సరోజ, ఏఎస్ఓ రవిశంకర్, తహసిల్దార్ ఫరూక్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు..



# జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను పరిశ్రమల ఏర్పాటుకు మరింత ప్రోత్సహించాలి



**పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు నిర్ణీత సమయంలోనే అన్ని అనుమతులు జారీ చెయ్యాలి**

**జిల్లా సమగ్ర అభివృద్ధికి నూతన పెట్టుబడి దారులను ఆకర్షించేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి లక్ష్యాలను అధిగమించాలి**

**జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (ఐ×జూాజ) సమావేశంలో అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష ...**

ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 10: నంది పత్రిక జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (ఐ×జూాజ) సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లాలో పరిశ్రమలు ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిషత్తు కార్యాచరణను మండలాలు, శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఎక్కువగా స్థాపించుటకు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గిరిజన తండాల్లో యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంచి గిరిజన కుటుంబాలకు మరింత వెలుగులు నింపాలన్నారు. ఐటిడిఏ గిరిజన ఉత్పత్తులు నాణ్యతను మరింత పెంచి, అందమైన ప్యాకింగులు, రవాణా, మార్కెటు సౌకర్యం కల్పించి అధిక లాభాలను వచ్చేలా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఏర్పాటు లక్ష్యం 168 కాగా 52 మాత్రమే గ్రౌండింగు అగుటపట్ల జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేస్తూ, . బ్యాంకుల్లో 85 పెండింగులను ఆయా బ్యాంకులకు స్వయంగా వెళ్ళి సంప్రదించి రుణాలు మంజూరు చేయించాలని అన్నారు. మిగిలినవి వారిని కలుసుకుని అవగాహన కల్పించి 8 ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు త్వరలో పనులు మొదలు పెట్టేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అధికార్లు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు నిమిత్తం భూములు గుర్తించడం ఎంతవరకు వచ్చిందని చింతలపూడి, ఉంగుటూరు, పోలవరం, ఏలూరు, కైకలూరు, దెందులూరు, నూజివీడు నియోజకవర్గాలకు ప్రగతిని సమీక్షించి, త్వరితగతిన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, అవసరాన్ని బట్టి నిర్ణీత సమయంకంటే ముందుగానే అనుమతులు మంజూరు చేసి, ప్రతి యూనిట్ ను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమలు రాయితీపై సమీక్షించి ఎంఎస్ఎంఈ పరిశ్రమలు పెట్టుబడి రాయితీ ఆరు యూనిట్లకు రూ 2 కోట్ల 40 లక్షల 87 వేలు, పవర్ సబ్సిడీ 12 యూనిట్లకు రూ 1 కోటి 13 లక్షల 77 వేలు, వడ్డీ రాయితీ 11 యూనిట్లకు రూ 55 లక్షలు 23 వేలు, స్టాంపు డ్యూటీ సబ్సిడీ ఒక యూనిట్ కు రూ 70 వేలు మంజూరు చేసామని తెలిపారు. ఋణాలు మంజూరులో ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న రుణాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు, టూరిజం, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆక్వా రంగాలలో నూతన వరవడులు గుర్తించి ప్రైవేటు పెట్టుబడులు దారులను మరింత ఆకర్షించేలా జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆహ్వానించి ప్రభుత్వం నుండి వారికి కావలసిన సౌకర్యాలు, సహాయం అందించడం కోసం వారితో సమావేశాలు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చెయ్యాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం ఆర్.వెంకట రావు, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఏపి ఐఐసి జోనల్ మేనేజరు కె.బాబ్జీ, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.కృష్ణమూర్తి, డిఆర్డిఏ పిడి టి.వి.విజయ లక్ష్మి, జిల్లా పంచాయతీశాఖ అధికారి కె.అనురాధ, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు, యల్డియం డి.నీలాద్రి, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కోవ బాన్‌పై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించిన ఎస్ డి పి ఐ నాయకులుఆరిఫ్ హుస్సేన్..




శ్రీశైలం, ఫిబ్రవరి 10 (నంది పత్రిక): వెలుగోడు పట్టణంలోని ఎస్డిపిఏ ఆఫీస్ నందు శ్రీశైలం అసెంబ్లీ పరిధిలో కోవ బాన్ అంశంపై వాస్తవాలకు విరుద్ధంగా ప్రజల తప్పుదోవ పట్టించేలా తేజస్వి న్యూస్ ఛానల్ ప్రసారం చేసిన అసత్య కథనాలను ఎస్డిపిఐ (సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా) శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షుడు ఆరిఫ్ హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోవ బాన్ రాజకీయ లాభాల కోసం వక్రీకరించి ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా తేజస్వి న్యూస్ ఛానల్ పనితీరు. ఆధారాలు లేని ఆరోపణలతో వార్తలు ప్రసారం చేయడం జర్నలిజం విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. మీడియా ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, కానీ తేజస్వి న్యూస్ ఛానల్ తన బాధ్యతను విస్మరించిందని సమాజంలో అనవసరమైన ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నించోందని ఆరిఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు ప్రజల మధ్య శాంతి, సౌహార్దాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని. కోవ బాన్ అంశంపై చర్చ వాస్తవాల ఆధారంగా జరగాల్సిందే కానీ తప్పుడు కథనాలతో ప్రజలను మభ్యపెట్టడం పూర్తిగా అనైతికమని చెప్పారు. తేజస్వి న్యూస్ ఛానల్ వెంటనే తమ అసత్య వార్తలను ఉపసంహరించుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, ఇలాంటి బాధ్యతరహిత ప్రసారాలపై సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖతో పాటు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్డిపిఐ డిమాండ్ చేస్తోంది వరకు. ప్రజలు కూడా ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని. చివరగా, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించే పోరాటంలో ఎస్డిపిఐ ఎప్పుడూ ముందుంటుందని, అసత్యాలకు, ద్వేష రాజకీయాలకు గట్టి ప్రతిఘటన కొనసాగుతుందని ఆరిఫ్ హుస్సేన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ కార్యదర్శి తౌసిఫ్ , వైస్ ప్రెసిడెంట్ హాఫిజ్ షఫీ , కమిటీ సభ్యులు ఫయాజ్, ఇమ్రాన్, ఇంతియాజ్, ఫాజులుల్లా, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర మరచిన వీరనారి తిమ్మమాంబ.

**దైవందిన్నె సంస్థానానికి వన్నె తెచ్చిన ఆడపడుచు.**

**గుజ్జువంశస్థుల ఆడబిడ్డకు దైవందిన్నెలో ఆలయం.**

మంత్రాలయం పిబ్రవరి10. (నందిదినపత్రిక ప్రతినిధి) అలనాటి చారిత్రక ఆనవాళ్లు కాలగర్భంలో కరిగిపోతూ ఉన్నాయి. నాటి రాచరిక వ్యవస్థ భవిష్యతరాలకు స్ఫూర్తి కల్పించాలంటే నాటి పాలకుల ప్రజారంజక పాలన, రైతు సంక్షేమంపై చేపట్టిన చర్యలు, భారతీయకళలు అంతరించి పోకుండా ఆపాలకులు ఆదరించిన కళాపోషణ, ఆపత్సమయలో వారి వీరోచిత యుద్ధవిద్యల నైపుణ్యాలు, వారిపాలనలో రూపుదిద్దుకొని వికశించిన ఆధ్యాత్మిక ఆలయాలు, సహచర రాజులతో వారి సన్నిహిత సంబంధాలు తదితరాలపై భావితరాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు చరిత్రపుటల్లో నాటి వైభవాలకు చోటు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది నగ్న సత్యం. మహారాజులే కాదు మహారాణులు సైతం రాజ్యాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారన్న నగ్నసత్యాలను తెలుగు ప్రజల ముంగిళ్ళకు తీసుకు రావాలనే ఆలోచనే ఈకథనం. ఆడపిల్ల ఆమబల కాదు ఆగ్రహిస్తే అపరకాళిలా మారి ప్రతీకారం తీర్చు కుంటుందని ఒక తెలుగింటి రాచపడుచు 800 సంవత్సరాలకు పూర్వమే రుజువు చేసింది. ఆమే వేరెవ్వరో కాదు నేటి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలపరిధిలోని దైవందిన్నె సంస్థానం రాకుమారి తిమ్మమాంబ. భర్తహత్యకు ప్రతీకారంగా గోల్కొండ నవాబు సైన్యాధ్యక్షుని తల నరికిన వీరనారి ఆమె. భర్త మృతదేహంతో పాటు సహగమనంచేసి కన్నవారింటి ఇలవేల్పుగా వెలసిన ధీర వనిత. దైవందిన్నె సంస్థానం:- గోల్కొండ నవాబులు పరిపాలిస్తున్న సమయంలో ప్రస్తుత ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని దైవందిన్నె గ్రామం నాడు ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించిన రాజసంస్థానం. ఈసంస్థానాన్ని గుజ్జు వంశస్థుడైన పెద్దారెడ్డి భూపతి పాలించేవాడు. ఈయన సతీమణి మల్లాంబ. ఈరాజ దంపతులకు చాలాకాలం వరకు సంతానం కలుగలేదు. సంతానప్రాప్తి కొరకుతమ రాజగురువునుఆశ్రయించారు రాజదంపతులు. రాజదంపతులకు సంతాన యోగం ఉందని మొదటిసంతానంగాబాలుడు, రెండవ సంతానంగా బాలిక జన్మిస్తారని వీరిలో బాలిక అనన్య ప్రతిభాపాటవాలతో వీరకాంతగా, వీరపత్నిగా, వీరమాతగా వాసికి ఎక్కు తుందని మునీశ్వరుడు సెలవిచ్చి రాజదంపతులను ఆశీర్వదించారు. ఆముని ఆశీర్వాదంతో ఆరాజ దంపతులకు మొదట నాగిరెడ్డి అనుకుమారుడు జన్మించాడు. రెండవ సంతానంగా తిమ్మాంబ జన్మించింది. మౌనీశ్వరుని ఆశీర్వాదంతో తిమ్మమాంబ విద్యాబుద్ధులతో రాణిస్తూనే యుద్ధవిద్యల్లోనూఆరితేరింది. 16సంవత్సరాల వయస్సు లోనే తిమ్మమాంబ అపూర్వ సౌందర్యరాశిగా ఎదిగింది. ఆమెకు యుక్తవయస్సు రావటంతో పెద్దారెడ్డిభూపతి ప్రస్తుత నందికొట్కూరు సమీపంలోని సాథాన్ కోట ప్రభువు చంద్రశేఖరరెడ్డితో వివాహం జరిపించారు. వివాహానంతరం తిమ్మాంబ సాథాన్ కోటకు వెళ్ళింది చంద్రశేఖరరెడ్డి, తిమ్మాంబ దంపతులకు రామచంద్రారెడ్డి జన్మించాడు. సాథాన్ కోటను చుట్టుముట్టిన కరువు కాటకాలు:-వర్షాభావ పరిస్థితులు చుట్టు ముట్టడంతో సాథాన్ కోట రాజ్యం కరువుకాటకాలతో విలవిలలాడింది. ఈకారణంగా రాజ్యంలోని ప్రజల నుంచి పన్నులు కట్టించుకోవడం ఆపేశాడు. ఖజానాలోని ధనాన్ని ప్రజలను ఆదు కొనేందుకు వినియోగించారు. దీంతో గోల్కొండ నవాబుకు సకాలంలో కప్పం చెల్లించలేక పోయాడు. దీంతోఆగ్రహించిన నవాబు సాతానుకోటరాజు నుంచి కప్పం వసూలుచేసుకు రావాలని మంత్రి ఖాధర్ ఖాన్, ఈయన కుమారుడైన సేనాపతి వల్లీఖాన్ లను ఆదేశించారు. వారితోపాటు నవాబు సైతం సాథాన్ కోటకు బయలు దేరారు. వీరి రాకను స్వాగతించిన రాజు చంద్రశేఖరరెడ్డి రాజ్యంలో కరువుకాటకాలు వివరించి కప్పం చెల్లించే వరకు సాథాన్ కోటలోనే ఉండమని సేనాధిపతిని ఆదేశించిన నవాబు గోల్కొండకు వెళ్ళి పోయారు. కప్పం పేరుతో సేనాపతి సాథాన్ కోటలో బిచాణా:- ఒకరోజు మంత్రి కోరిక మేరకు రాజు చంద్రశేఖరరెడ్డి కోటలోని సైన్యంతో వేటకై అడవికి వెళ్ళారు. కోటలో ఒంటరిగా ఉన్న గోల్కొండ సేనాపధిపతి వలీఖాన్ శిరోభారంతో ఉద్యానవనంలోకి వెళ్ళాడు. అక్కడ పువ్వులు కోస్తున్న అపురూప సౌందర్యరాశి అయిన రాణి తిమ్మమాంబను సేనాపతి చూసి మతి భ్రమించిన వలీఖాన్ రాణిని చేరుకోబోగా ఆమె అతనిని తీవ్రంగా మందలించి కోటకు వెళ్ళి పోయింది. కోటలో తన చెలికత్తెను పిలిచి నవాబుకు చెల్లించేందుకు కప్పం డబ్బు తీసుకువచ్చేందుకు తాను దైవందిన్నె సంస్థానానికి వెళు ్ళతున్నానని రాజు వేట నుండి రాగానే ఈ విషయం తెలియజేయాలని చెప్పి రాణి తిమ్మమాంబ వెళ్ళిపోయింది. మధోన్మత్తుడైన వలీఖాన్ కోటకు చేరుకొని తిమ్మమాంబ ఆచూకీ చెప్పకపోతే చంపేస్తా నని బెదిరించాడు. దీంతో భయపడిన చెలికత్తె రాణి దైవందిన్నెకు వెళ్ళిందని చెప్పింది. అదివిన్న వలీఖాన్ వెంటనే దైవందిన్నెకు వెళ్ళి తిమ్మాంబనుతీసుకురావాలని లేదంటే నిన్ను చంపేస్తానని చెప్పడంతో బెదిరి పోయిన చెలికత్తె దైవందిన్నెకు వెళ్ళి పోయింది. ఇదేమీ తెలియని రాజు చంద్రశేఖరరెడ్డి వేట బడలికతో కోటకు రాగానే అలసిపోయి నిద్రపోయాడు. చంద్రశేఖరరెడ్డిని హత్యచేసిన వలీఖాన్. ఉద్యానవనంలో జరిగిన సంఘటనను తిమ్మాంబ రాజుకు చెబితే తనకు చావు తప్పదని భావించిన వలీఖాన్ రాణి వచ్చేలోగానే రాజును చంపితే చాలు ఇటు రాజ్యంతో అటు రాణి కూడా తన వశం అవుతుందని భావించాడు. అనుకున్నదే తడవుగా నిద్రిస్తున్న రాజుచంద్రశేఖర రెడ్డిని వలీఖాన్ హత మార్చాడు. దీన్ని గమనించిన చంద్రశేఖరరెడ్డి మంత్రి రాజు మృతదేహాన్ని రహస్యంగా నూనె పాత్రలో భద్రపరచి దైవందిన్నె సంస్థానానికి వెళ్ళిపోయిడు. అంతకంటే ముందుగానే దైవందిన్నెకు చేరుకొన్న చెలికత్తె పెద్దారెడ్డికి సమాచారం చేరవేసి వెళ్ళి పోయింది. దైవందిన్నెకు చేరుకొన్న మంత్రి రాజు పెద్దారెడ్డికి జరిగిన సంఘటన చేరవేశాడు. ఈవిషయాన్ని తిమ్మమాంబకు తెలియనీయ కుండా ఆమెతో కలిసి సాథాన్ కోటకు చేరుకున్నారు. అక్కడ చెలికత్తె ద్వారా భర్త హత్యో దంతం తెలుసుకొన్న తిమ్మమాంబ ఉగ్రరూపంతో గదిలో దాక్కున్న వలీఖాన్ ను పరుషపు మాటలతో గది బయటకు వచ్చేలా చేసింది. గది బయటకు రాగానే వలీఖాన్ తలను ఒక్కవేటుతో తెగనరికేసింది. భర్తమృత దేహంతో సహగమనం:-తన భర్త మృతదేహంతోపాటు తానూ సహగమనం చేస్తానని తీమ్మమాంబ తండ్రి పెద్దారెడ్డి అనుమతి కోరింది. అందుకాయన ఒప్పుకోక పోవడంతో తాను తనభర్త మృతదేహం చెంత పడు కుంటాను వెంటనే ప్రాణం పోతేసరి లేదంటే పక్కకు తీయమని కోరడంతో తండ్రి సరేనన్నాడు. క్షితిపై భర్త మృతదేహం పక్కన పడుకోగానే తిమ్మమాంబ మరణించింది. జరిగిన సంఘటనతో శోకతప్త హృదయాలతో సంస్కారాలు నిర్వహించిన తర్వాత రామచంద్రారెడ్డికి పట్టాభిషేకం నిర్వహించాడు పెద్దారెడ్డి భూపతి. స్వప్నంలో తల్లిని తట్టి లేపిన తిమ్మమాంబ:- సాతాన్ కోటలో జరిగిన విషయాలు తెలియని తిమ్మాంబ తల్లి గాఢనిద్రలో ఉండగా ఎవరో తనను తట్టి లేపినట్లు కలగంది. కలలో తననగలను దైవందిన్నె సంస్థానంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి మూర్తులకు అలంక రించేందుకు సాథాన్ కోట నుంచి తలారికి ఇచ్చిపంపగా ఆతలారి ఆనగలను కాజేయాలని దైవందిన్నె సమీపంలోని కంపాడు గ్రామం దగ్గర ఉన్న నల్ల వంకలో ఫలానా స్థలంలో పూడ్చి పెట్టడం వల్ల తలారి మరణించాడని ఆనగలను తెప్పించి దేవిడీలోని అలయానికి కానుకగా ఇవ్వాలని తిమ్మాంబ తల్లిమల్లాంబను కోరింది. కల నుంచి మేల్కొన్న మల్లాంబ భజాలు చూసు కోగా భుజంపై నూనె గుర్తులతో చేతి అచ్చులు గమనించిన మల్లాంబ సేవకుడిని నల్లవంకకు పంపి వంకలో తలారి పడిన ప్రాంతంలో ఇసుక తవ్వి అక్కడ దాచిన నగలను దేవిడీలోని ఆలయానికి అందజేసింది మల్లాంబ. గుజ్జు వంశంలో వంశస్తుల ఇళ్ళలో వివాహాలు జరిగేముందు వధూవరుల పట్టుపీతాంబ రాలు, పుస్తెలు, కాలిమెట్టెలు నాసన్నిధిలో ఉంచి పూజలు చేయాలని, మనవంశంలో పుట్టేపిల్లలకు పాలుపట్టే గరిటను, ఉయ్యాలను కొన రాదని అలా చేయడంవల్ల మేలు జరుగుతుందని తిమ్మాంబ తల్లికి వరం ఇచ్చింది. వీరనారి తిమ్మాంబకు దైవందిన్నెలో ఆలయం:- వీరనారిగా, వీరపత్నిగా, వీరమాతగా విశిష్టతను సంతరించుకొన్న తిమ్మమాంబకు దైవందిన్నెలో ఆలయం నిర్మించి గుజ్జు వంశస్థులు పూజలు ఏటేటా నిర్వహిస్తున్నారు. ప్రతియేటా ఏప్రిల్ మాసంలో దైవందిన్నె దేవిడీలోని శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామికి తిమ్మమాంబ కానుకగా ఇచ్చిన నగలను అలంకరించి రథోత్సవం నిర్వహిస్తున్నారు. ఇంతటి విశిష్టత సంతరించుకొన్న తిమ్మమాంబనుచరిత్రకారులు మరచిపోవడం బాధాకరం. గతంలో సుమారు 50 సంవత్సరాల క్రితం దైవందిన్నెలో సురభికంపెని ఆధ్వర్యంలో వీరతిమ్మమాంబ నాటకం ప్రదర్శించడం గమనార్హం. ఈవీరతిమ్మాంబ మాఇంటి ఆడపడుచు. మాఇళ్ళలో వివాహాల సమయంలో వధూవరుల పట్టబట్టలను వీరతిమ్మాంబ ఆలయంలో ఉంచి పూజలు నిర్వహించిన తర్వాత ఆపట్టు బట్టలను వధూవరులకు ఇవ్వడం జరుగుతోంది.



# ఈరోజుల్లో ప్రేమకు విలువ ఉందా...?

మంత్రాలయం పిబ్రవరి10 (నందిదినపత్రిక ప్రతినిధి) ఒకప్రేమతోనే ఏదైనా సాధించగలం భగవంతుడి అనుగ్రహమైన అమ్మ ప్రేమైనా మంచి స్నేహితురాలని ఆత్మీయురాలుని ఏదైనా ఈసృష్టిలో ప్రేమతో మాత్రమే నడుస్తుంది మన పుట్టుక ప్రేమతో ముడి పడిపోయింది మన ముగింపు ప్రేమతో ముగిస్తే బాగుంటుంది అని కోరుకొని మనిషి అంటూ లేరు, సృష్టి మొత్తం ప్రేమకు నిలువుటద్దం కాలంతో సంబంధం లేకుండా రోజులతో సంబంధం లేకుండా సంబంధ బాంధవ్యాలకు విలువ ఉంది అంటే అది ప్రేమ మాత్రమే. ప్రేమని పొందని జీవి అంటూ ఉంటుంది అంటే అతనికి మించిన దరిద్రం ఎవరూ చూడ లేదని ఎందుకంటే అమ్మ ప్రేమ కూడా పొందని వారు ఈప్రపంచంలో చాలా తక్కువ మంది ఉండొచ్చు. మిమ్మల్ని ఎవరైనా ఇష్టపడుతున్నారంటే కారణాలు చెప్పి కారణాలు వెతుక్కొని వదిలించుకోవాలని చూడొద్దు. ఎందుకంటే ఆ ప్రేమ నువ్వు ఎన్నికోట్లు పెట్టినా కొనలేని విలువైన దానితో సమానం అని గుర్తించు. కోరికలతో తీరేది శారీరక అవసరాలైన అప్పటికీ ప్రేమ విషయంలో ప్రేమ మాత్రమే విలువ ఇస్తుంది సంతృప్తి పరుస్తుంది. సంపాదన అంటే ఒకడబ్బు కాదు అందులో ప్రేమ కూడా ఉంది ఎలా అంటే మనం డబ్బు సంపాదించిన, ఆస్తులు సంపాదించిన, ఒక వ్యక్తి మనసులో సంపూర్ణమైన ప్రేమను సంపాదించాలి అని భావంతోనే చేస్తాము కాబట్టి వారి మనసుకు దగ్గర అవటానికి వారిని సపోర్ట్ చేయడనికిలా చెప్పుకుంటూ పోతే వాటి వెనక ప్రేమ మాత్రమే కారణం. జీవితంలో ఏఅర్హతైనా మనం హృదయంతో ఆరాధించే మనిషి ప్రేమ ముందు ఎక్కువకాకపోవచ్చు.

సమయం ఉన్నప్పుడు మాట్లాడే మనిషికరువు అవచ్చు. కాలం ఒక మనిషిని మనకు ఎన్ని విధాలుగా పరిచయం చేస్తుందో, అది కచ్చితంగా జ్ఞాపకాల రూపంలో మిగిలిపోతుంది. ప్రేమలో కలిగే అనుభూతులు అనుభవాలు నిన్ను అవి ఏడిపించొచ్చు, బాధపెట్టొచ్చు కాలంతోపాటు నిన్ను నీకు దగ్గర చేసి అర్థమయ్యేలాగా చేస్తుంది. ప్రేమకు కొంచెం సమయం ఇవ్వండి మాట్లాడే మనుషులకి ప్రాణం అయిపోతావు. కబుర్లు చెప్పు కోవటానికి కొంచెం సమయం కేటాయించండి మీరు గుర్తొస్తే వారి మొహంలో చిరునవ్వు రావాలి అలాంటి పరిచయాలను కోరుకొనీ వ్యక్తి అంటూ ఈప్రపంచంలో ఉండరని నా భావన.

# సనాతనధర్మంలో కర్మసిద్ధాంతం ప్రకారం,

## -మనిషి తప్పించుకోలేని మూడు కర్మలు.

మంత్రాలయం పిబ్రవరి10. (నందిదినపత్రిక ప్రతినిధి) సంచిత కర్మ గత జన్మలు అన్నింటిలో మనం పోగుచేసుకున్న మొత్తం కర్మలనిల్వ లేదా మూట. ఇదిమన భవిష్యత్తు జన్మలను ప్రభావితం చేసే అన్ని కర్మల ఫలితాల సముదాయం. ఇది గిడ్డంగిలో ఉన్నధాన్యం లాంటిది. ప్రారబ్ధ కర్మసంచిత కర్మ నుండి ఈప్రస్తుతజన్మలో మనం అను భవించడానికి కేటాయించ బడిన భాగం. ఇది మన విధి లేదా ఈజీవితంలో మనం అనుభవించక తప్పని ఫలితాలు. మనజననం, కుటుంబం, ఆరోగ్యం, ప్రధాన కష్టసుఖాలు దీనిపై ఆధారపడి ఉంటాయి. ఇది గిడ్డంగి నుండి సంవత్సరానికి కేటాయించిన ధాన్యం లాంటిది. ఇది అను భావించక తప్పదు. క్రియమాణ కర్మ ఈప్రస్తుత జన్మలో మనం ప్రస్తుతం చేస్తున్న పనులు చేత,మాట, ఆలోచన ద్వారా ఈకర్మల ఫలితాలు భవిష్యత్తులో మన సంచిత కర్మలోచేరి, తదుపరి జన్మల్లో ప్రారబ్ధంగా మారవచ్చు. ఇది ప్రస్తుతం పొలంలో విత్తనం వేయడం లాంటిది. ఫలితం భవిష్యత్తులో ఉంటుంది. అయితే ప్రారబ్ధకర్మను ఈజన్మలో అనుభ వించక తప్పదు. మనిషి తన క్రియమాణ కర్మను సక్రమంగా ధర్మబద్ధంగా ఆచరించడం ద్వారా, జ్ఞానాన్ని లేదా మోక్షాన్ని పొందడం ద్వారా కర్మబంధాల నుండి విముక్తి పొందే అవకాశం ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

## ఆ రోడ్డుపై ప్రయాణం అంటేనే జంకుతుండ్రు..!

వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి చౌరస్తా (అడ్డా రోడ్) నుంచి పోలేపల్లి చౌరస్తా వరకు 9 కిలోమీటర్ల మేర 40 నిమిషాలకు పైగా ప్రయాణం పడుతుందని, ఆ రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రాణం జంకుతోందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా రోడ్డంతా గుంతల మయమై ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డుపై మండల కేంద్రానికి విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా.. విన్నవించినా ఎవరు స్పందించడం లేదని, పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకుపోయినా స్పందించలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే నూతన బీటీ రోడ్డును మంజూరు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com